CONTACT
KOMMU SREENIVAS KURUMA
9666023180
8096660656

# విజయ భారతి

తెలుగు దిన పత్రిక

Jagan Yadav
7661975567
9966222035
Sri Renuka Dattha Events
Flower Decorations
Birthday Parties
Marriage Mandapam
Sounds & Lightings
H.No. 1-54/10/1, Near Pochamma Temple, Medinaguda, Hyderabad - 500049.

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
విజయ భారతి
తెలుగు దిన పత్రిక
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గా
వారిగా రిపోర్టర్లు కావలెను
9666023180,8096660656

VOLUME 01,ISSUE 278 ,EDITOR KUMAR KURUM, SUNDAY,04-MAY-2025
CIRCULATED: TELANGANA,ANDRA PRADESH,PAGES 12, RS 5/-

హైదరాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్, ఆదిలాబాద్,మెదక్, వరంగల్, కరీంనగర్,మంచిర్యాల, కొమురం భీమ్, పెద్దపల్లి గుంటూరు, విశాఖపట్నం , విజయవాడ, కర్నూల్, అనంతపూర్,

# ఆ ఉగ్రవాదుల్ని వదిపెట్టం..

# స్పష్టం చేసిన ప్రధాని మోదీ



**ప్రధాని మోదీ ఉగ్రవాదంపై మరో సారి మాట్లాడారు.**

**ఉగ్రవాదులపై .. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.**

**శనివారం అంగోలా ప్రెసిడెంట్ జావో లూరెన్కోతో ఢిల్లీలో ఉమ్మడి ప్రెస్ కాన్ఫిరెన్స్ జరిగింది.**

జమ్మూకాశ్మీర్, పహల్గామ్‌లోని బైసరన్ లోయలో ఉగ్రవాదులు పర్యాటకులపై కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. ఉగ్రమూకల కాల్పుల్లో మొత్తం 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఏప్రిల్ 22వ తేదీన జరిగిన ఈ సంఘటన ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలోనే భారత ప్రభుత్వం .. ఉగ్రవాదులకు, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పే దిశలో చర్యలు మొదలెట్టింది. సరిహద్దుల దగ్గర యుద్ధ వాతావరణం నెలకొంది. ప్రధాని నరేంద్ర మోదీ ఉగ్రవాదం గురించి తరచుగా స్పందిస్తూనే ఉన్నారు. శనివారం కూడా ప్రధాని మోదీ ఉగ్రవాదంపై మాట్లాడారు. ఉగ్రవాదులపై .. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అంగోలా ప్రెసిడెంట్ జావో లూరెన్కోతో ఢిల్లీలో ఉమ్మడి ప్రెస్ కాన్ఫిరెన్స్ జరిగింది. ఈ ప్రెస్ కాన్ఫిరెన్స్ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ' మానవాళి మనుగడకు టెర్రరిజం అతి ప్రమాదకరమైనదని రెండు దేశాలు నమ్ముతున్నాయి. టెర్రరిస్టులపై .. టెర్రరిజాన్ని సపోర్టు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్న దృఢనిశ్చయంతో ఉన్నాము. సరిహద్దుల దగ్గర టెర్రరిజాన్ని అరికట్టడంతో మాకు సహకరిస్తున్నందుకు అంగోలాకు కృతజ్ఞతలు. దాదాపు రెండు దేశాలు 40 ఏళ్లుగా భాగస్వామ్యంలో కలిసి ముందుకు నడుస్తున్నాయి. అంగోలా స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్నపుడు.. ఇండియా నమ్మకం, స్నేహంతో అండగా నిలిచింది. ఆఫ్రికన్ దేశాల నుంచి మాకు గత పదేళ్ల ఎంతో వేగవంతమైన సహకారం

## రైతు బీమా పథకాన్ని

## రేవంత్ సర్కార్ నిర్వీర్యం చేయడం దుర్మార్గం : హరీశ్‌రావు

ఏ కారణంతో అయినా, రైతు మరణిస్తే ఆ కుటుంబం రోడ్డున పడకుండా కాపాడుకోవాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన రైతు బీమా పథకాన్ని రేవంత్ రెడ్డి సర్కార్ నిర్వీర్యం చేయడం దుర్మార్గమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు.

కారణంతో అయినా, రైతు మరణిస్తే ఆ కుటుంబం రోడ్డున పడకుండా కాపాడుకోవాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన రైతు బీమా పథకాన్ని రేవంత్ రెడ్డి సర్కార్ నిర్వీర్యం చేయడం దుర్మార్గమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు.

ఫిబ్రవరి నెలలోనే చెల్లించాల్సిన రూ. 775 కోట్ల ప్రీమియం మూడు నెలలుగా ప్రభుత్వం చెల్లించకపోవడం శోచనీయం అని పేర్కొన్నారు.ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి, రైతు కుటుంబాలకు శాపంగా మారుతున్నది. అసలు రాష్ట్రంలో రైతు బీమా పథకం కొనసాగుతున్నదా?

లేదా అటకెక్కించారా అనే అనుమానం కలుగుతుంది. వానాకాలం రైతు బంధు ఎగ్గొట్టారు, యాసంగి పైసలు ఎప్పుడు ఇస్తారు

అని మేము అసెంబ్లీలో అడిగిన ప్రశ్నకు.. మార్చి 31వ తేదీ లోగా మొత్తం చెల్లిస్తామని చెప్పి మాట తప్పారు. మొత్తంగా రైతు బంధు పథకాన్ని ప్రశ్నార్థకం చేశారని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.రుణమాఫీ హామీ విషయంలో




## రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనతో

## తెలంగాణకు ఏం సాధించారు.. హరీష్‌రావు ప్రశ్నల వర్షం



సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి హరీష్‌రావు ప్రశ్నల వర్షం కురిపించారు. ఢిల్లీ వెళ్లి తెలంగాణకు ఏం సాధిస్తున్నారని నిలదీశారు. రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనతో తెలంగాణకు ఎలాంటి ప్రయోజనం లేదని హరీష్‌రావు విమర్శలు చేశారు.హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 42 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టినా.. తెలంగాణకు సాధించింది ఏం లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు విమర్శించారు. ఇవాళ(శనివారం) ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణకు జరిగే నష్టంపై నోరు మెదపకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. మరోవైపు ఉపాధి హామీ కూలీలకు నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తోందని.. వారి జీవితాలతో ఆడుకుంటుందని హరీష్‌రావు మండిపడ్డారు.ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం, మరోవైపు కేంద్ర ప్రభుత్వం రెండు కలిసి ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని హరీష్‌రావు ఆరోపించారు. రాష్ట్రానికి మంజూరైనా

# పాక్‌పై ఆర్థిక దిగ్బంధం!



**ఆర్థిక మూలాలపై దెబ్బ కొట్టేందుకు భారత్ ప్లాన్**

**పాక్‌ను ఎఫ్ఏటీఎఫ్ గ్రే లిస్టులో తిరిగి చేర్చడంపై చర్చలు**

**రుణాలు ఇవ్వకుండా ఆర్థిక సంస్థలపై ఒత్తిడికి వ్యూహంపహల్గాం ఉగ్ర దాడి నేపథ్యంలో పాకిస్థాన్‌పై దౌత్యపరమైన ఆంక్షలు విధించడమే కాకుండా దాయాది దేశాన్ని ఆర్థికపరమైన చక్రవ్యూహంలో బంధించాలని భారత్ యోచిస్తోంది. సీమాంతర ఉగ్రవాదానికి పాల్పడే దేశాలపై ఆర్థికపరమైన ఆంక్షలను విధించే లక్ష్యంతో ఏర్పడిన ఆర్థిక కార్యాచరణ టాస్క్ ఫోర్స్[ఎఫ్ఏటీఎఫ్] గ్రే లిస్టులో పాకిస్థాన్‌ను తిరిగి చేర్చాలని ఒత్తిడి తీసుకురావాలని భారత్ నిర్ణయించినట్లు తెలుస్తోంది.**

రుణాలు ఇవ్వకుండా ఆర్థిక సంస్థలపై ఒత్తిడికి వ్యూహంపహల్గాం ఉగ్ర దాడి నేపథ్యంలో పాకిస్థాన్‌పై దౌత్యపరమైన ఆంక్షలు విధించడమే కాకుండా దాయాది దేశాన్ని ఆర్థికపరమైన చక్రవ్యూహంలో బంధించాలని భారత్ యోచిస్తోంది. సీమాంతర ఉగ్రవాదానికి పాల్పడే దేశాలపై ఆర్థికపరమైన ఆంక్షలను విధించే లక్ష్యంతో ఏర్పడిన ఆర్థిక కార్యాచరణ టాస్క్ ఫోర్స్(ఎఫ్ఏటీఎఫ్) గ్రే లిస్టులో పాకిస్థాన్‌ను తిరిగి చేర్చాలని ఒత్తిడి తీసుకురావాలని భారత్ నిర్ణయించినట్లు తెలుస్తోంది.

# పాక్‌పై ఆర్థిక దిగ్బంధం!

ఆర్థిక మూలాలపై దెబ్బ కొట్టేందుకు భారత్ ప్లాన్ పాక్‌ను ఎఫ్ఏటీఎఫ్ గ్రే లిస్టులో తిరిగి చేర్చడంపై చర్చలు రుణాలు ఇవ్వకుండా ఆర్థిక సంస్థలపై ఒత్తిడికి వ్యూహంపహల్గాం ఉగ్ర దాడి నేపథ్యంలో పాకిస్థాన్‌పై దౌత్యపరమైన ఆంక్షలు విధించడమే కాకుండా దాయాది దేశాన్ని ఆర్థికపరమైన చక్రవ్యూహంలో బంధించాలని భారత్ యోచిస్తోంది. సీమాంతర ఉగ్రవాదానికి పాల్పడే దేశాలపై ఆర్థికపరమైన ఆంక్షలను విధించే లక్ష్యంతో ఏర్పడిన ఆర్థిక కార్యాచరణ టాస్క్ ఫోర్స్(ఎఫ్ఏటీఎఫ్) గ్రే లిస్టులో పాకిస్థాన్‌ను తిరిగి చేర్చాలని ఒత్తిడి తీసుకురావాలని భారత్ నిర్ణయించినట్లు తెలుస్తోంది.

న్యూఢిల్లీ, మే 3 పహల్గాం ఉగ్ర దాడి నేపథ్యంలో పాకిస్థాన్‌పై దౌత్యపరమైన ఆంక్షలు విధించడమే కాకుండా దాయాది దేశాన్ని ఆర్థికపరమైన చక్రవ్యూహంలో బంధించాలని భారత్ యోచిస్తోంది. సీమాంతర ఉగ్రవాదానికి పాల్పడే దేశాలపై ఆర్థికపరమైన ఆంక్షలను విధించే లక్ష్యంతో ఏర్పడిన ఆర్థిక కార్యాచరణ టాస్క్ ఫోర్స్(ఎఫ్ఏటీఎఫ్) గ్రే లిస్టులో పాకిస్థాన్‌ను తిరిగి చేర్చాలని ఒత్తిడి తీసుకురావాలని భారత్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. పాకిస్థాన్‌పై రెండు రకాలుగా ఆర్థికపరమైన ప్రతీకార చర్యలు చేపట్టాలని భారత్ యోచిస్తోంది. అందులో మొదటిది పాకిస్థాన్‌ను మళ్లీ ఎఫ్ఏటీఎఫ్ గ్రే లిస్టులో చేర్పించేలా లాబీ చేయడం. దేశంలోని ఉగ్రవాద గ్రూపులకు సరిహద్దుల అవతల నుంచి అందుతున్న ఆర్థిక సహాయాన్ని అడ్డుకోవాలన్న విస్తృతమైన వ్యూహంలో భాగంగా ఈ చర్య చేపట్టాలన్నది భారత్ ఆలోచన.ఎఫ్ఏటీఎఫ్ గ్రే లిస్టులో పాక్‌ను చేర్చాలన్న డిమాండును ముందుకు తీసుకెళ్లాలంటే తీసుకోవలసిన చర్యల గురించి ప్రభుత్వంలో చర్చ జరుగుతున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. పాకిస్థాన్ గతంలో 2018 జూన్ నుంచి 2022 అక్టోబర్ వరకు ఎఫ్ఏటీఎఫ్ గ్రే లిస్టులో ఉంది. గతంలో ఈ లిస్టులో ఉన్న రోజుల్లో దేశంలోకి అక్రమ నిధుల ప్రవాహం తగ్గిందని భారత్ వాదిస్తోంది. ఇక రెండో చర్య పాకిస్థాన్‌కు రుణాలు అందచేస్తున్న బహుళ ఆర్థిక సంస్థలపై ఒత్తిడి తీసుకువచ్చి రుణాలు ఇవ్వకుండా అడ్డుకోవడం. అంతర్జాతీయ ద్రవ్య నిధి(ఐఎంఎఫ్), ప్రపంచ బ్యాంకు, ఆసియన్ అభివృద్ధి బ్యాంకు(ఏడీబీ)తోసహా ప్రధాన ఆర్థిక సంస్థలతో బహిరంగ చర్చలు ప్రారంభించాలని భారత్ భావిస్తున్నట్లు ఓ సీనియర్ ప్రభుత్వ అధికారి తెలిపారు.

రుణ పునఃసమీక్షకు వినతి పాకిస్థాన్‌కు అందచేస్తున్న ఆర్థిక సహాయాన్ని పునఃసమీక్షించాలని ఆయా ఆర్థిక సంస్థలను కోరాలని భారత్ భావిస్తోంది. సీమాంతర ఉగ్రవాదాన్ని అడ్డుకోవడంలో ఘోరంగా విఫలమైనప్పటికీ పాకిస్థాన్‌కు అభివృద్ధి సాయం కొనసాగడంపై భారత్ ఆందోళన వ్యక్తం చేయనున్నట్లు ఆ అధికారి చెప్పారు. రుణం అందకుండా ఒత్తిడి ఆర్థికంగా దివాలా తీసిన పాకిస్థాన్‌కు తిరిగి పట్టాలెక్కించడానికి ఐఎంఎఫ్ 700 కోట్ల డాలర్ల(భారతీయ కరెన్సీలో రూ.59,026 కోట్లు) రుణాన్ని అందచేస్తోంది. 2024 సెప్టెంబర్‌లో విడుదలైన ఈ రుణం విడతల వారీగా పాక్ అభివృద్ధి కోసం విడుదల చేస్తోంది. పాకిస్థాన్‌ను ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించడానికి 1958 నుంచి ఇప్పటివరకు 24 సార్లు ఐఎంఎఫ్ రుణం అందచేసింది. సీమాంతర ఉగ్రవాదాన్ని నిరంతరాయంగా పెంచిపోషిస్తున్న పాకిస్థాన్‌కు ఈ తరహా ఆర్థిక సహాయం అందచేయడంలోని విశ్వసనీయతను, దూరదృష్టిని భారత్ ప్రశ్నించే అవకాశం ఉంది.ఇది గాక 4,340 కోట్ల డాలర్ల(రూ.1.13 లక్షల కోట్లు) రుణాన్ని 764 పబ్లిక్‌సెక్టార్ రుణాలు, గ్రాంట్ల కింద పాకిస్థాన్‌కు అందచేయడానికి ఆసియన్ అభివృద్ధి బ్యాంకు ముందుకువచ్చింది. వీటితోపాటు 365 ప్రాజెక్టుల కోసం 4,970 కోట్ల డాలర్ల రుణాన్ని(రూ.4.19 లక్షల కోట్లు) అందచేస్తామని ప్రపంచ బ్యాంకు పాకిస్థాన్‌కు వాగ్దానం చేసింది. ఈ ఆర్థిక సంస్థలపై ఒత్తిడి తీసుకువచ్చి పాకిస్థాన్‌కు రుణాలు ఇవ్వకుండా అడ్డుకోవాలని భారత్ యోచిస్తున్నట్లు ఆ అధికారి తెలిపారు.

## రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనతో తెలంగాణకు ఏం సాధించారు.. హరీష్‌రావు ప్రశ్నల వర్షం

సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి హరీష్‌రావు ప్రశ్నల వర్షం కురిపించారు. ఢిల్లీ వెళ్లి తెలంగాణకు ఏం సాధిస్తున్నారని నిలదీశారు. రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనతో తెలంగాణకు ఎలాంటి ప్రయోజనం లేదని హరీష్‌రావు విమర్శలు చేశారు.హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 42 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టినా.. తెలంగాణకు సాధించింది ఏం లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు విమర్శించారు. ఇవాళ(శనివారం) ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణకు జరిగే నష్టంపై నోరు మెదపకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. మరోవైపు ఉపాధి హామీ కూలీలకు నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తోందని.. వారి జీవితాలతో ఆడుకుంటుందని హరీష్‌రావు మండిపడ్డారు.ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం, మరోవైపు కేంద్ర ప్రభుత్వం రెండు కలిసి ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని హరీష్‌రావు ఆరోపించారు. రాష్ట్రానికి మంజూరైనా (నరేగా) పనిదినాలను కేంద్ర ప్రభుత్వం సగానికి తగ్గించడం శోచనీయమని అన్నారు. 2024-25లో రూ.12.22 కోట్ల పనిదినాలు మంజూరు చేయగా, ఈ సంవత్సరం కేవలం రూ. 6.5 కోట్ల పనిదినాలకే పరిమితం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీకి చెరో 8 మంది ఎంపీలు ఉన్నా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే నరేగా పనిదినాలు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 4 నెలల వేతనాలు చెల్లించాలని హరీష్‌రావు కోరారు పత్తి కొనుగోళ్లలో భారీ కుంభకోణం:పెద్ది సుదర్శన్ రెడ్డిపత్తి కొనుగోళ్లలో రూ.3వేల కోట్ల కుంభకోణం జరిగిందని బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. పత్తి కొనుగోళ్ల కుంభకోణంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హస్తం ఉందని విమర్శించారు. రైతులు క్వింటాకు రూ.2వేలు నష్టపోయారని అన్నారు. తెలంగాణ భవన్‌లో శనివారం నాడు మీడియాతో సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. రైతు దగ్గర క్వింటాల్ పత్తిని రూ.5వేలకు కొనుగోలు చేసి... బ్రోకర్లు రూ.7 వేలకు పైగా దండుకున్నారని పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు.పత్తి కొనుగోళ్ల వ్యవహారాన్ని సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని పెద్ది సుదర్శన్ రెడ్డి కోరారు. సీసీఐ, మార్కెటింగ్ అధికారులు పత్తి రైతులను మోసం చేశారని ఆరోపించారు. పత్తి కొనుగోళ్లను సీసీఐ ఆలస్యం చేయటంతోనే.. రైతులు నష్టపోయారని చెప్పారు. కేవలం 20శాతం మంది రైతులే సీసీఐకు పంటను అమ్ముకున్నారని అన్నారు. మిగిలిన పంటను కాంగ్రెస్ నేతలు సిండికేట్‌గా ఏర్పడి.. సీసీఐకు అమ్ముకున్నారని ఆరోపణలు చేశారు. దీపావళి సందర్భంగా.. హైదరాబాద్‌లోని ఓ హోటల్లో సీసీఐ అధికారులు, ట్రేడర్ల మధ్య జరిగిన రహస్య సమావేశంలో ఈ కుంభకోణానికి బీజం పడిందని పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపణలు చేశారు.

## ఆ ఉగ్రవాదుల్ని వదిపెట్టం.. స్పష్టం చేసిన ప్రధాని మోదీ

.

ప్రధాని మోదీ ఉగ్రవాదంపై మరో సారి మాట్లాడారు. ఉగ్రవాదులపై .. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. శనివారం అంగోలా ప్రెసిడెంట్ జావో లూరెన్కోతో ఢిల్లీలో ఉమ్మడి ప్రెస్ కాన్ఫిరెన్స్ జరిగింది. జమ్మూకాశ్మీర్, పహల్గామ్‌లోని బైసరన్ లోయలో ఉగ్రవాదులు పర్యాటకులపై కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. ఉగ్రమూకల కాల్పుల్లో మొత్తం 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఏప్రిల్ 22వ తేదీన జరిగిన ఈ సంఘటన ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలోనే భారత ప్రభుత్వం .. ఉగ్రవాదులకు, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పే దిశలో చర్యలు మొదలెట్టింది. సరిహద్దుల దగ్గర యుద్ధ వాతావరణం నెలకొంది. ప్రధాని నరేంద్ర మోదీ ఉగ్రవాదం గురించి తరచుగా స్పందిస్తూనే ఉన్నారు.శనివారం కూడా ప్రధాని మోదీ ఉగ్రవాదంపై మాట్లాడారు. ఉగ్రవాదులపై .. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అంగోలా ప్రెసిడెంట్ జావో లూరెన్కోతో ఢిల్లీలో ఉమ్మడి ప్రెస్ కాన్ఫిరెన్స్ జరిగింది. ఈ ప్రెస్ కాన్ఫిరెన్స్ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ‘ మానవాళి మనుగడకు టెర్రరిజం అతి ప్రమాదకరమైనదని రెండు దేశాలు నమ్ముతున్నాయి. టెర్రిరిస్టులపై .. టెర్రిరిజాన్ని సపోర్టు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్న దృఢనిశ్చయంతో ఉన్నాము. సరిహద్దుల దగ్గర టెర్రరిజాన్ని అరికట్టడంతో మాకు సహకరిస్తున్నందుకు అంగోలాకు కృతజ్ఞతలు. దాదాపు రెండు దేశాలు 40 ఏళ్లుగా భాగస్వామ్యంలో కలిసి ముందుకు నడుస్తున్నాయి. అంగోలా స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్నపుడు.. ఇండియా నమ్మకం, స్నేహంతో అండగా నిలిచింది. ఆఫ్రికన్ దేశాల నుంచి మాకు గత పదేళ్లు ఎంతో వేగవంతమైన సహకారం అందింది. వ్యాపారం 100 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఎనిమిది దేశాల్లో ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్లను తెరిచాము. ఓ ఐదు దేశాల్లో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్మాణంలో సహకరిస్తున్నాము. ఆఫ్రికాలో 17 కొత్త ఎంబసీలను తెరిచాము’ అని అన్నారు.

## రైతు బీమా పథకాన్ని రేవంత్ సర్కార్ నిర్వీర్యం చేయడం దుర్మార్గం : హరీశ్‌రావు

ఏ కారణంతో అయినా, రైతు మరణిస్తే ఆ కుటుంబం రోడ్డున పడకుండా కాపాడుకోవాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన రైతు బీమా పథకాన్ని రేవంత్ రెడ్డి సర్కార్ నిర్వీర్యం చేయడం దుర్మార్గమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు.

కారణంతో అయినా, రైతు మరణిస్తే ఆ కుటుంబం రోడ్డున పడకుండా కాపాడుకోవాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన రైతు బీమా పథకాన్ని రేవంత్ రెడ్డి సర్కార్ నిర్వీర్యం చేయడం దుర్మార్గమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. ఫిబ్రవరి నెలలోనే చెల్లించాల్సిన రూ. 775 కోట్ల ప్రీమియం మూడు నెలలుగా ప్రభుత్వం చెల్లించకపోవడం శోచనీయం అని పేర్కొన్నారు.ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి, రైతు కుటుంబాలకు శాపంగా మారుతున్నది. అసలు రాష్ట్రంలో రైతు బీమా పథకం కొనసాగుతున్నదా? లేదా అటకెక్కించారా అనే అనుమానం కలుగుతుంది. వానాకాలం రైతు బంధు ఎగ్గొట్టారు, యాసంగి పైసలు ఎప్పుడు ఇస్తారు అని మేము అసెంబ్లీలో అడిగిన ప్రశ్నకు.. మార్చి 31వ తేదీ లోగా మొత్తం చెల్లిస్తామని చెప్పి మాట తప్పారు. మొత్తంగా రైతు బంధు పథకాన్ని ప్రశ్నార్థకం చేశారని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.రుణమాఫీ హామీ విషయంలో మేము వెంటబడితే దేవుళ్ల మీద ఒట్లు వేసి మాట తప్పారు. సగం మందికి కూడా రుణమాఫీ చేయకుండా రైతుల ఉసురుపోసుకున్నారు. ఇప్పుడు రైతు కుటుంబాలకు ధీమా ఇచ్చే రైతు బీమా పథకాన్ని లేకుండా చేస్తున్నారు. ఇంతకంటే అమానుషం ఏమైనా ఉంటదా? ఇది కచ్చితంగా రైతు వ్యతిరేక ప్రభుత్వమే. పాలన గాలికి వదిలేసి గాలి మోటార్లలో చక్కర్లు కొట్టే ముఖ్యమంత్రి, మంత్రులకు రైతు కుటుంబాల కన్నీళ్లు కనిపించడం లేదా? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

## శీర్షిక:ఓ జర్నలిస్ట్ సోదర ! నీకు వందనం..!

నిజాన్ని నిర్భయంగా వ్రాసిఅవినీతి అక్రమార్కుల బండారం బయట
పెట్టి...హాలకలంతో భూకాగితాన్ని దున్నుతు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న
ఓ జర్నలిస్ట్ సోదర ! నీకు వందనం..!
ప్రమాదం అని తెలిసినా భయపడకుండా
సమాజాన్ని దోచుకునే క్యాపిటలిస్టుల బండారాన్ని
బయట పెట్టి హాలకలంతో భూకాగితాన్ని దున్నుతు ప్రజా సమస్యలపై పోరాటం
చేస్తున్న
ఓ జర్నలిస్ట్ సోదర ! నీకు వందనం..!
అవని లో మహిళలపై జరుగుతున్న దౌర్జన్యా లను,
అకృత్యా లను, ఎండగట్టి, బయటపెట్టి జర్నలిజం
విలువను ఉన్నత శిఖరానికి తీసుకొని వచ్చి
హాలకలంతో భూకాగితాన్ని దున్నుతు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న
ఓ జర్నలిస్ట్ సోదర ! నీకు వందనం..!
ఆకలి దప్పు లకు ఓర్చు కొని పగలనక రాతనక కష్టపడి పత్రికా వ్యవస్థను
ఉన్నతస్థాయి లోకి తీసుకోని వచ్చి హాలకలంతో భూకాగితాన్ని దున్నుతు ప్రజా
సమస్యలపై పోరాటం చేస్తున్న
ఓ జర్నలిస్ట్ సోదర! నీకు వందనం..!
మానవాళి మనుగడ సాఫీగా సాగడం కోసం ప్రతి ఒక్కరిలో అంతర్గత ఆత్మ శక్తిని
మేల్కొలుపుతూ
హాలకలంతో భూకాగితాన్ని దున్నుతు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న
ఓ జర్నలిస్ట్ సోదర! నీకు వందనం..!
ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవ శుభాకాంక్షలతో

**శ్రీమతి మంజుల పత్తిపాటి (కవయిత్రి).**
**మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్.**
**యాదాద్రి భువనగిరి జిల్లా**
**తెలంగాణ రాష్ట్రం**



## తల్లిదండ్రుల్లేని పేద యువతీ పెళ్లికి రెహమాన్ ఫౌండేషన్ చేయూత

**చైర్మన్ డాక్టర్ షేఖ్ అబ్దుల్ రెహమాన్ జిలాన్ ద్వారా 19500/- రూపాయల పెళ్లికి కిరాణా సరుకులు అందజేత జనం కోసం సామాజిక సేవే మార్గం - డాక్టర్ షేక్ అబ్దుల్ రెహమాన్ జిలానీ (రెహమాన్ ఫౌండేషన్ చైర్మన్)**

విజయభారతి తెలుగు దినపత్రిక .03-05-2025 ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా, మే 3,లింగాపూర్ :లి కొమురం భీమ్ జిల్లా, లింగాపూర్ మండల కేంద్రానికి చెందిన తల్లిదండ్రులు లేని అనాధ ఆడబిడ్డ జాధవ్ స్వాతి పెళ్లికి రెహమాన్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ షేక్ అబ్దుల్ రెహమాన్ జిలానీ సహకారంతో తమవంతు సహాయంగా మంగళవారం 19500/- రూపాయల విలువగల కిరాణా సరుకులను సామాజిక సేవకుడు జాటోత్ దవిత్ కుమార్ చేతుల ద్వారా ఆ అనాధ కుటుంబానికి సమర్పించి మానవత్వాన్ని చాటుకున్నారు. అయితే జాధవ్ స్వాతి అనే అమ్మాయికి తల్లిదండ్రులు లేరు. 2014 లో తెలంగాణ మలిదశ ఉద్యమంలో తండ్రి జాధవ్ విలాష్ నాయక్ అమరులు కాగా, తల్లి 2023 లో హఠాన్మరణంతో చనిపోయారు. తల్లిదద్రులిద్దరూ మరణించడంతో ఆ నిరుపేద కుటుంబం దిక్కులేని అనాధగా మారింది. పిల్లల ఆలనా పాలనా చూసేవారు ఎవరు లేకుండా పోయారు. అటు పిల్లలు చదువుకుంటూనే ఒంటరి పోరుగా కూలీ పని చేసుకుంటూ కుటుంబాన్ని నడిపించుకుంటూ వారే కుటుంబానికి పెద్ద దిక్కుగా తల్లిదండ్రులై సాటి సమాజానికి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ప్రతి ఆడబిడ్డల పెళ్లిళ్లకు రెహమాన్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ షేక్ అబ్దుల్ రెహమాన్ జిలానీ పెద్దన్నగా వ్యవహారిస్తున్నారని గ్రామస్తులు వారి సేవా దృక్పథాన్ని కొనియాడారు. తల్లిదండ్రుల్లేని అనాధ ఆడబిడ్డ పెళ్లికి అండగా ఉండాలని ఉద్దేశంతో తనవంతుగా సామాజిక సేవలో భాగంగా శుక్రవారం జరిగిన తల్లిదండ్రుల్లేని అనాధ ఆడబిడ్డ జాధవ్ స్వాతి పెళ్లికి నిత్యావసర సరుకులను అందజేయడం జరిగిందన్నారు. తనవంతుగా ఆడబిడ్డల వివాహానికి చైర్మన్ డాక్టర్ షేక్ అబ్దుల్ రెహమాన్ జిలానీ ఆర్థిక సాయం అందిస్తామన్నారు.





# అట్టడుగున 74,530 కుటుంబాలు

**విజయభారతి తెలుగు దినపత్రిక .03-05-2025** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పీ4 సర్వేలో అట్టడుగు స్థాయిలో జిల్లాలోని 74,530 కుటుంబాలు ఉన్నట్లు గుర్తించారు. వాటి ఆర్థికాభివృద్ధికి దాతల సాయంతో జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టాల్సి ఉంది. పేదరిక నిర్మూలనే ప్రధాన లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పీ4 కార్యక్రమాన్ని చేపట్టిన విషయం విదితమే.అట్టడుగున 74,530 కుటుంబాలుపీ4 సర్వేలో గుర్తింపుప్రభుత్వం నుంచి గ్రామాలవారీగా జిల్లా అధికారులకు జాబితా బంగారు కుటుంబాలుగా ప్రకటించి ఆర్థికాభివృద్ధి చర్యలకు ఆదేశంఒంగోలు మే 3 : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పీ4 సర్వేలో అట్టడుగు స్థాయిలో జిల్లాలోని 74,530 కుటుంబాలు ఉన్నట్లు గుర్తించారు. వాటి ఆర్థికాభివృద్ధికి దాతల సాయంతో జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టాల్సి ఉంది. పేదరిక నిర్మూలనే ప్రధాన లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పీ4 కార్యక్రమాన్ని చేపట్టిన విషయం విదితమే. వివిధ సామాజిక, ఆర్థిక అంశాల ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా సచివాలయం యూనిట్‌గా పీ4 సర్వేను నిర్వహించింది. అందులో మొత్తం 27 అంశాలపై ఇంటింటికీ తిరిగి వివరాలు సేకరించి వాటి ఆధారంగా ఆ కుటుంబాల ఆర్థిక స్థితిగతులను అంచనా వేశారు. అందులో అట్టడుగు స్థాయిలో ఉన్న 20శాతం కుటుంబాలను పీ4 కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఉగాది పర్వదినం రోజున అమరావతిలో ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌లు ప్రారంభించారు. పేదరికంలో అట్టడుగున ఉన్న కుటుంబాల అభివృద్ధి లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో లబ్ధిదారులైన పేద కుటుంబాలను బంగారు కుటుంబంగా, అందుకు సహకరించే దాతలను మార్గదర్శిగా నామకరణం చేశారువచ్చే ఉగాదికి పూర్తిఈ ఏడాది ఆగస్టు 15 నాటికి ఒకస్థాయికి ఈ కార్యక్రమాన్ని చేర్చి వచ్చే ఏడాది ఉగాది నాటికి పూర్తిస్థాయి ఫలితాలు అందేలా చేయాలన్నది ప్రభుత్వ సంకల్పం. పీ4 సర్వే ఆధారంగా ఆయా జిల్లా, మండలం, సచివాలయం వారీగా పేదరికంలో అట్టడుగున ఉన్న కుటుంబాల జాబితాలను ప్రకటించింది. ఆ ప్రకారం జిల్లాలో 74,530 కుటుంబాలను పీ4 కార్యక్రమం కింద ఆర్థికంగా అభివృద్ధి చేయాలి. అందుకు సంబంధించిన జాబితాలు జిల్లా యంత్రాంగానికి అందాయి. జిల్లాలోని 38 మండలాల్లోని సచివాలయాల పరిధిలో 5.89 లక్షల కుటుంబాలను యంత్రాంగం సర్వే చేసి ప్రభుత్వానికి నివేదించింది. ఆ ప్రకారం ఆర్థికంగా వెనుకబడి ఉన్న 20శాతం చూస్తే సుమారు లక్షా 20వేల కుటుంబాలు ఆర్థిక సహకారం అందించాలి. అయితే 74,550 కుటుంబాల జాబితాలను పంపించారు.ప్రభుత్వం నుంచి సమగ్రంగా వివరాలు అందడంతో తదుపరి చర్యలపై అధికార యంత్రాంగం దృష్టి సారించింది. పట్టణాల్లో గరిష్ఠంగా ఒంగోలు అర్బన్‌లో 7,809 కుటుంబాలు అట్టడుగున ఉన్నాయి. కనిష్ఠంగా దర్శిలో 610 ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో చూస్తే గరిష్ఠంగా టంగుటూరు మండలంలో 3,037 కుటుంబాలు, కనిష్ఠంగా పొదిలి మండలంలో 601 కుటుం బాలు ఉన్నట్లు ప్రభుత్వం పంపిన జాబితాలో పేర్కొంది.




# ఫార్మా జీసీసీలకు హబ్‌గా ఇండియా

**విజయభారతి తెలుగు దినపత్రిక .03-05-2025**ప్రపంచంలోని ఇతర దేశాలతో పోలిస్తే భారత ఆర్థిక వ్యవస్థ ర్యాపిడ్ స్పీడుతో దూసుకుపోతోంది. తొందరలోనే ఫార్మా రంగంలో గ్లోబల్ కేపబులిటీ సెంటర్ల(జీసీసీ)కు భారత్ హబ్ గా అవతరించబోతోంది.

ప్రపంచంలోని ఇతర దేశాలతో పోలిస్తే భారత ఆర్థిక వ్యవస్థ ర్యాపిడ్ స్పీడుతో దూసుకుపోతోంది. తొందరలోనే ఫార్మా రంగంలో గ్లోబల్ కేపబులిటీ సెంటర్ల(జీసీసీ)కు భారత్ హబ్ గా అవతరించబోతోంది. ఇప్పుడు అంతర్జాతీయ ఫార్మా దిగ్గజాలు జీసీసీల ఏర్పాటుకు ఇండియా వైపే చూస్తున్నాయి. మన దేశ ఆర్థిక వ్యవస్థ స్థిరంగా ఉండటం, వినియోగం కూడా బాగుంటుండటంతో భారత్ ను స్వర్గధామంగా భావిస్తున్నాయి.భారతదేశ వ్యాప్తంగా 2,500లకు పైగా సెంటర్లు, 45 లక్షల మందికి పైగా నిపుణులతో త్వరలోనే భారత జీసీసీ మార్కెట్ పరిమాణం 100 బిలియన్ డాలర్ల మార్క్‌ను అధిగమిస్తోందని నివేదికలు చెబుతున్నాయి. లైఫ్ సైన్సెస్, హెల్త్‌కేర్ విభాగాలలో 2024లో 100 సెంటర్లు ఉండగా.. 2030 నాటికి వీటి సంఖ్య 160కి చేరుతుందని, అలాగే, వీటిలో ఉద్యోగుల సంఖ్య 4,20,000కి చేరనుందని ఎర్నెస్ట్ అండ్ యంగ్ సంస్థ అంచనా వేసింది.




# తెరుచుకున్న కేదార్‌నాత్ ఆలయం.. తొలి రోజు భారీగా తరలివచ్చిన భక్తులు

**విజయభారతి తెలుగు దినపత్రిక .03-05-2025** శుక్రవారం కేదార్‌నాథ్ ఆలయం తెరుచుకోవడంతో భక్తులు భారీగా పోటెత్తారు. తొలి రోజుల సుమారు 30 వేల పైచిలుకు భక్తులు మహాశివుడిని దర్శించుకుని తరించారు.

ఇంటర్నెట్ డెస్క్: ఛార్‌ధామ్ ఆలయాల్లో ఒకటైన సుప్రశిద్ధ శైవక్షేత్రం కేదార్‌నాథ్ ద్వారాలు భక్తుల కోసం తెరుచుకున్నాయి. శీతాకాల విరామం తరువాత శుక్రవారం ఉదయం ఏడు గంటలకు ఆలయంలోకి భక్తులను అనుమతించారు.తొలి రోజు కావడంతో భక్తులు భారీగా పోటెత్తారు. ఏకంగా 30 వేల మంది మహాశివుడిని దర్శించుకున్నారు. అధికారిక సమాచారం ప్రకారం శుక్రవారం సాయంత్రం ఏడు గంటల వరకూ సుమారు 10,597 మంది మహిళలు, 19,196 మంది పురుషులు ఆలయాన్ని సందర్శించారు. ఆలయ ద్వారాలు తెరుచుకునే సమయంలో భారత ఆర్మీకి చెందిన ఘర్వాల్ రైఫిల్స్ సైనికులు సంప్రదాయ బద్ధ భక్తిగీతాలను ప్లే చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామీ కూడా పాల్గొన్నారు. ఆలయం పరిసరాల్లో ముఖ్య సేవక్ భండారా వద్ద భక్తులకు స్వయంగా ప్రసాదం పంపిణీ చేశారు. భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్టు ఈ సందర్భంగా సీఎం తెలిపారు.యాత్రా మార్గాల్లో అన్ని సౌకర్యాలు కల్పించామని, యాత్రికుల రాకపోకలను నిశితంగా పరిశీలిస్తున్నామని చెప్పారు. స్థానికులు ఎంతో మందికి ఉపాధి కల్పించే ఛార్‌ధామ్ యాత్ర రాష్ట్రానికి జీవనాడి అని తెలిపారు. ఏడాదంతా ఆధ్యాత్మిక యాత్రలకు అవకాశం కల్పించే ఉద్దేశంతో శీతాకాల తీర్థయాత్రలకు శ్రీకారం చుట్టినట్టు తెలిపారు.




కేదార్‌నాథ్ ఆలయ అభివృద్ధి కోసం రూ.2 వేల కోట్లు కేటాయించినట్టు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం గౌరీ కుండ్ నుంచి కేదార్‌నాథ్ వరకూ రోప్‌వే నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం కూడా ఆమోదం తెలిపిందని అన్నారు. ఈసారి అక్షయత్రితియ రోజున కేదార్‌నాథ్ యాత్ర ప్రారంభమైందని ఆయన తెలిపారు.ఛార్‌ధామ్ యాత్రలో భాగమైన గంగోత్రి, యమునోత్రి ఆలయాలు ఇప్పటికే ప్రారంభం కాగా, బద్రీనాథ్ ఆలయ ద్వారాలు రేపు తెరుచుకోనున్నాయి. దీంతో, పూర్తిస్థాయిలో చార్‌ధామ్ యాత్ర మొదలవుతుంది. ఈ యాత్రలో భక్తుల కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేశామని ఉత్తరాఖండ్ సీఎం తెలిపారు.

# భార్యను చంపి ఇంట్లో పాతిపెట్టి.. భయంతో భర్త ఆత్మహత్య

**విజయభారతి తెలుగు దినపత్రిక .03-05-2025**మధ్యప్రదేశ్ ఖర్గోన్‌లో భర్త ఘాతుకం నాలుగైదు రోజులు శవం పక్కనే నిద్రించిన భర్త దుర్వాసనతో విషయం వెలుగులోకి భర్త ఆత్మహత్య చేసుకున్నట్లు అనుమానం

మధ్యప్రదేశ్‌లోని ఖర్గోన్ జిల్లాలో దారుణ ఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. కట్టుకున్న భార్యను అత్యంత కిరాతకంగా హత్య చేసిన భర్త అనంతరం ఆమె మృతదేహాన్ని ఇంట్లోనే గొయ్యి తీసి పాతిపెట్టాడు. కొన్ని రోజుల తర్వాత ఈ విషయం బయటపడటంతో భయాందోళనకు గురై అతడు కూడా ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికంగా ఈ ఘటన కలకలం రేపింది.వివరాల్లోకి వెళ్తే.. బర్వాహ్ పోలీస్ స్టేషన్ పరిధిలో లక్ష్మణ్ (45), అతని భార్య రుక్మిణీ బాయి (40) నివాసం ఉంటున్నారు. కొన్ని రోజులుగా వారి ఇంటి నుంచి తీవ్ర దుర్వాసన వస్తుండటంతో స్థానికులు అనుమానించారు. ఇంటికి వెళ్లి చూడగా తలుపులు మూసి ఉన్నాయి. ఎంత పిలిచినా లోపలి నుంచి స్పందన లేకపోవడంతో తలుపులు పగలగొట్టి లోపలికి ప్రవేశించారు. అక్కడ మంచంపై లక్ష్మణ్ విగతజీవిగా పడి ఉండటం చూసి గ్రామస్థులు దిగ్భ్రాంతికి గురయ్యారు. అదే సమయంలో, మంచానికి సమీపంలో తవ్విన గోతిలో పాక్షికంగా పూడ్చిపెట్టిన రుక్మిణీ బాయి మృతదేహాన్ని గుర్తించారు.

వెంటనే గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించారు. వారు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని




రుక్మిణీ బాయి మృతదేహాన్ని వెలికి తీశారు. శరీరం పాక్షికంగా కుళ్లిపోయి ఉండటాన్ని బట్టి, హత్య జరిగి నాలుగైదు రోజులు అయి ఉండవచ్చని ప్రాథమికంగా అంచనా వేశారు. మృతదేహాన్ని సరిగా పూడ్చకపోవడం వల్ల చేయి బయటకు కనిపిస్తోందని, దానివల్లే దుర్వాసన వ్యాపించిందని పోలీసులు తెలిపారు.

భార్యను పాతిపెట్టిన తర్వాత లక్ష్మణ్ నాలుగైదు రోజులుగా అదే మంచంపై నిద్రపోయినట్టు పోలీసుల విచారణలో తేలింది.

భార్య హత్య విషయం బయటపడి, తాను పట్టుబడతాననే భయంతోనే లక్ష్మణ్ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుని ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. హత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ఇద్దరి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత మరణాలకు సంబంధించిన కచ్చితమైన కారణాలు తెలుస్తాయని పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని, అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# తెలంగాణలో నాలుగు రోజులు వానలే.. హెచ్చరించిన వాతావరణశాఖ..!

**విజయభారతి తెలుగు దినపత్రిక .03-05-2025**

తెలంగాణలో రాబోయే నాలుగు రోజులు రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ క్రమంలో వాతావరణశాఖ ఆరెంజ్, ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

తెలంగాణలో ఓ వైపు ఎండలు దంచికొడుతున్నాయి. అదే సమయంలో మరికొన్ని జిల్లాల్లో ఈదురుగాలులతో వర్షాలు కురుస్తున్నాయి. దాంతో రాష్ట్రంలో భిన్న వాతావరణం ఏర్పడుతున్నది. పొద్దంతా ఎండలు దంచికొడుతుండగా.. సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం మారిపోయి వర్షం కురుస్తున్నది. మరో రాబోయే రెండురోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతల్లో పెద్దగా మార్పులు ఉండవని.. ఆ తర్వాత గరిష్ఠ ఉష్ణోగ్రతలు స్వల్పంగా తగ్గుతాయని వాతావరణశాఖ తెలిపింది. అదే సమయంలో రాబోయే నాలుగు రోజులు రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది.ఈ క్రమంలో పలు జిల్లాలకు ఆరెంజ్, మరికొన్ని జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. శనివారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. అలాగే, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి,



వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడుతాయంటూ ఎల్లో హెచ్చరిక జారీ చేసింది. ఆదివారం రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని వివరించింది.అలాగే, మంచిర్యాల, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడే సూచనలున్నాయని చెప్పింది. ఈ నెల 5న ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయంటూ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. అలాగే, మంగళవారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లోనూ వానలు కొనసాగుతాయంటూ పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసిందని

# పుష్కల్ అగ్రోటెక్ లిమిటెడ్ స్టోర్ ప్రారంభం

గజ్వేల్ 03 మే 2025 విజయభారతి న్యూస్ :సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ లో జగదేవపూర్ వెళ్లే రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శివశక్తి గ్రూప్ కంపెనీ వారి పుష్కల్ ఆగ్రో టెక్ లిమిటెడ్ స్టోర్ శనివారం నాడు ఎండి హరీశ్ బాబు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఆర్థికంగా స్థిరపడాలని ఉద్దేశంతో శివశక్తి గ్రూప్ కంపెనీ వారి పుష్కల్ ఆగ్రోటెక్ లిమిటెడ్ స్టోర్ ప్రజ్ఞాపూర్ లో నూతనంగా ప్రారంభించడం జరిగిందని, ఆర్గానిక్ మందులు, పెస్ట్ సైడ్ సీడ్స్, విత్తనాలు సరసమైన ధరలకు నాణ్యమైన విత్తనాలు, పురుగు మందులు అమ్మడం జరుగుతుందని అన్నారు. కంపెనీ నుండి డైరెక్ట్ స్టాక్ కు డీలర్లు లేకుండా ఫెస్టి సీడ్స్ రావడంతో అందరికంటే దాదాపు 25 శాతం ధరలు తక్కువకు మా వద్ద అన్ని రకాల పురుగు మందులు, విత్తనాలు, లభించే అవకాశం ఉందని ఈ అవకాశాన్ని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మరియు పరిసర ప్రాంత రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అనూక్ బాబు, సురేష్, జైల్ శర్మ, సురేందర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పెద్దమ్మతల్లి వార్షికోత్సవ వేడుకలు

03 మే 2025 విజయభారతి న్యూస్ :సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం  తిర్మలపూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ మహోత్సవంలో భాగంగా శనివారం నాడు పెద్దమ్మ తల్లి కి బోనాలు సమర్పించి పెద్దమ్మతల్లి-పెద్దిరాజు  కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. గ్రామదేవతలకు పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదాన వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పురోహితులు శస్తుల్లా రాజేశ్వర్ శర్మ, గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అంతా మంచి జరుగుతుందని గ్రామదేవతలకు పూజలు నిర్వహించి, పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ వేడుకలు  నిర్వహించడం జరిగిందని, గ్రామస్థులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని గ్రామం సుభిక్షంగా ఉండాలని, సమయానికి వర్షాలు కురిసి పండిన పంటలకు గిట్టుబాటు ధర రావాలని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని గ్రామదేవతలని వేడుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శివంది లక్మి నారాయణ లలిత దంపతులు,  ఉపాధ్యక్షుడు గడ్డం స్వామి, కార్యదర్శి గడ్డం లక్ష్మీ నారాయణ, కోశాధికారి కొండెయ్యళ్ల భిక్షపతి, డైరెక్టర్ లు కొండెయ్యళ్ల వజ్రమ్మ, గడ్డం స్వామి, గడ్డమీది కుమార్, గడ్డమీదు స్వామీ, చుట్టాకుల శ్రీను,  తిర్మలపూర్ గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# హలో వడ్డెర..ఛలో ఆలేర్

•

## వడ్డె ఓబన్న విగ్రహావిష్కరణ
## వడ్డెర సంఘం రాష్ట అధ్యక్షులు ఎత్తరి మారయ్య

విజయ భారతి  కుత్బుల్లాపూర్తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న పోరాట స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, భావితరాలకు వడ్డే ఓబన్న జీవిత చరిత్ర స్ఫూర్తిదాయకమని వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎత్తరి మారయ్య అన్నారు. హలో వడ్డెరా ఛలో ఆలేరు పేరుతో ఆదివారం మే4న యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులోని ప్రభుత్వ పాఠశాల దగ్గర ఉదయం 10 గంటలకు ఓబన్న విగ్రహావిష్కరణ మహోత్సవాన్ని తెలంగాణ రాష్ట్ర వడ్డెర నాయకులు జిల్లా నాయకులు కుల బాంధవులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎత్తరి మారయ్య పిలుపునిచ్చారు.

వడ్డే ఓబన్న జనవరి 11న రేనాటి ప్రాంతంలో జన్మించిన ఓబన్న సంచార జాతి వడ్డెర కులానికి చెందిన వారని, బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ ఆధీనంలో ఉన్న సమయంలో, రేనాటి పాలేగాళ్లకు కుంఫనీ (కంపెనీ)కి తవర్జీ విషయంలో ప్రారంభమైన ఘర్షణలు, క్రమేపీ సాయుధ పోరాటంలో తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడుగా వడ్డె ఓబన్న నిలిచారని తెలిపారు.

బ్రిటీష్ పాలకుల దౌర్జన్యానికి వ్యతిరేఖంగా వడ్డే ఓబన్న చేసిన పోరాట పటిమను భవిష్యత్ తరాల వారికి తెలియజేయాలని, ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి మిత్రుడు, జీవితంలోను, పోరాటంలోను, మరణంలోను స్నేహితుడి వెంట నిలిచిన వీరుడు వడ్డే ఓబన్న చరిత్రను తెలుసుకోడానికి హలో వడ్డెరా ఛలో ఆలేర్ పిలుపుతో వేలాదిగా తరలి రావాలని కోరారు.



# జర్నలిస్టులను సన్మానించిన వాసవి మహిళా క్లబ్,వాసవి సేవక్ సభ్యులు

విజయ భారతి  కుత్బుల్లాపూర్నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేసే ఎలక్ట్రానిక్,ప్రింట్ మీడియా ప్రతినిధులను పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా నల్ల మల్లీస్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, నిజాంపేట్ వాసవి క్లబ్ మహిళా అధ్యక్షురాలు నల్లమల్లి సామ్రాజ్యలక్ష్మి, ప్రగతి నగర్ వాసవి సేవక్ సభ్యుల ఆధ్వర్యంలో రిపోర్టర్లను శాలువాలతో సత్కరించి మెమొంటోలను అందించి పత్రికా స్వేచ్ఛ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీడియా మిత్రులందరికి పత్రిక దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ మీడియా రంగంలో విలేకరులు చేసే కృషి ఎనలేనిదని వారు ఏ సమయంలోనైనా  వార్తలు సేకరించి ప్రజలకు చేరవేస్తారన్నారు. ఒక్కొక్కసారి వారి ప్రాణాలు కూడా తెగించి వార్తలు సేకరించాల్సి వస్తుందన్నారు. ఎవరు ఏది చేసినా అది ప్రజల్లోకి చేర్చేది రిపోర్టర్ల ద్వారానే అని తెలిపారు. రిపోర్టర్లను సన్మానించడం మాకు చాలా సంతోషకరంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు నల్ల మల్లీస్ ట్రస్ట్ మహిళలు, ప్రగతి నగర్ వాసవి సేవక్ సభ్యులు పాల్గొన్నారు.





# రైతుల పట్ల జగన్ కు ఎప్పుడూ చిత్తశుద్ధి లేదు: మంత్రి నాదెండ్ల విమర్శలు


**గత వైసీపీ ప్రభుత్వంపై మంత్రి నాదెండ్ల విమర్శలు**

**వైసీపీ సర్కారు పెట్టిన బకాయిలు తాము చెల్లించామని వెల్లడి**

**ధాన్యం కొనుగోలు తర్వాత 24 గంటల్లోనే రైతులకు చెల్లింపులు చేస్తున్నామని స్పష్టీకరణ**

ఆంధ్రప్రదేశ్ రైతుల పట్ల జగన్ కు ఎప్పుడూ చిత్తశుద్ధి లేదని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పేరుకుపోయిన బకాయిలను తమ ఎన్డీయే ప్రభుత్వం ప్రాధాన్యతగా తీసుకుని చెల్లించిందని సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. రైతుల సంక్షేమానికి, వారికి సకాలంలో చెల్లింపులు జరపడానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆయన స్పష్టం చేశారు.గత ప్రభుత్వం రైతులకు చెల్లించాల్సిన సుమారు రూ.1,674 కోట్ల బకాయిలను తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెల్లించిందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రైతులకు ఆర్థికంగా అండగా నిలవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 5.65 లక్షల మంది రైతుల నుంచి 35.94 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందని వివరించారు. ఇందుకు గాను రూ.8,277.59 కోట్లను కేవలం 24 గంటల వ్యవధిలోనే నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు ఆయన వెల్లడించారు.అదేవిధంగా, ప్రస్తుత రబీ సీజన్‌లో కూడా ధాన్యం సేకరణ వేగంగా జరుగుతోందని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 1,16,627 మంది రైతుల నుంచి 12.38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని, దీనికి సంబంధించిన రూ. 2,722.81 కోట్లను కూడా 24 గంటల్లోనే రైతుల ఖాతాలకు బదిలీ చేశామని ఆయన వివరించారు. రైతుల కష్టానికి తక్షణమే ప్రతిఫలం అందించాలనే ఉద్దేశ్యంతో ఈ సత్వర చెల్లింపుల విధానాన్ని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ైతులకు అన్ని విధాలా మద్దతుగా నిలవడం, వారి ఉన్నతికి కృషి చేయడమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ ప్రధాన అజెండా అని నాదెండ్ల మనోహర్ పునరుద్ఘాటించారు. గత ప్రభుత్వ వైఫల్యాలను సరిదిద్దుతూ, అన్నదాతలకు అండగా నిలుస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ మేరకు పలు గ్రాఫ్ లను కూడా మంత్రి నాదెండ్ల సోషల్ మీడియాలో పంచుకున్నారు.





# నేను భారతీయుడిని కాదని చెప్పిన క్షణం బాధపడ్డా: జమ్మూకశ్మీర్ పోలీసు అధికారి

**జమ్ముకశ్మీర్ పోలీసు అధికారి ఇఫ్తికర్ అలీ, 8 మంది తోబుట్టువులకు పాక్ బహిష్కరణ నోటీసులు**
**27 ఏళ్లుగా పోలీస్ శాఖలో సేవలు అందిస్తున్న ఇఫ్తికర్ అలీ**
**మేనమామతో ఉన్న భూ వివాదం కారణంగానే కుట్ర జరిగిందని అలీ ఆరోపణ**
**జమ్ముకశ్మీర్-లడక్ హైకోర్టు జోక్యం... బహిష్కరణపై స్టే**

విజయభారతి తెలుగు దినపత్రిక .03-05-2025 భారతదేశానికి, జమ్మూకశ్మీర్ పోలీసు శాఖకు సేవ చేయడానికే తాను జన్మించానని, తన శరీరంపై ఉన్న గాయాలే దానికి నిదర్శనమని 27 ఏళ్లుగా సేవలందిస్తున్న ఓ పోలీసు అధికారి అన్నారు. తనను, తన తోబుట్టువులను పాకిస్థాన్‌కు పంపించేందుకు కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు. కాగా, జమ్మూకశ్మీర్-లడక్ హైకోర్టు సకాలంలో జోక్యం చేసుకోవడంతో ఆ కుటుంబం పాకిస్థాన్‌కు వెళ్లే వారి జాబితా నుంచి తప్పించుకుంది.పూంచ్ జిల్లాలోని నియంత్రణ రేఖ సమీపంలో ఉన్న మెన్‌ధార్ సబ్-డివిజన్‌లోని సల్వా గ్రామానికి చెందిన 45 ఏళ్ల ఇఫ్తికర్ అలీ గత 27 ఏళ్లుగా జమ్మూకశ్మీర్ పోలీసు శాఖలో పనిచేస్తున్నారు. అనేక ప్రశంసలు, పురస్కారాలు అందుకున్నారు. అయితే, గత వారం అలీతో పాటు ఆయన ఎనిమిది మంది తోబుట్టువులు - మహ్మద్ షఫీక్ (60), నష్రూన్ అఖ్తర్ (56), అక్సీర్ అఖ్తర్ (54), మహ్మద్ షకూర్ (52), నసీమ్ అఖ్తర్ (50), జుల్ఫ్‌కార్ అలీ (49), కోసెర్ పర్వీన్ (47), షాజియా తబస్సుమ్ (42)లకు భారత్ విడిచి వెళ్లాలంటూ నోటీసులు అందాయి. పీవోకే నుంచి వచ్చినట్లు భావిస్తున్న మరికొందరితో పాటు వీరిని కూడా పంజాబ్‌కు తరలించి, అక్కడి నుంచి పాకిస్థాన్‌కు పంపేందుకు అధికారులు సిద్ధమయ్యారు.దీనిపై ఇఫ్తికర్ అలీ కుటుంబం హైకోర్టును ఆశ్రయించింది. వారి పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ రాహుల్ భారతి, పిటిషనర్లను జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతం విడిచి వెళ్లమని బలవంతం చేయవద్దని ఆదేశిస్తూ బహిష్కరణపై స్టే విధించారు. ఈ ఆదేశం ప్రతివాదుల అభ్యంతరాలకు లోబడి ఉంటుందని పేర్కొన్నారు. పిటిషనర్ల ఆస్తి వివరాలపై అఫిడవిట్ దాఖలు చేయాలని పూంచ్ డిప్యూటీ కమిషనర్‌ను ఆదేశిస్తూ, తదుపరి విచారణను మే 20కి వాయిదా వేశారు. ఈ బహిష్కరణ నోటీసు వెనుక తన మేనమామతో ఉన్న భూవివాదమే కారణమని ఇఫ్తికర్ అలీ ఆరోపిస్తున్నారు. "మాకు దాదాపు ఐదు హెక్టార్ల భూమి ఉంది. మరో రెండు హెక్టార్లను మా మేనమామ అక్రమంగా ఆక్రమించుకున్నారు. మా భూమిని తిరిగి ఇవ్వకూడదనే ఉద్దేశంతోనే వారు ఈ కుట్ర పన్నారు" అని అలీ పేర్కొన్నారు.అధికారిక వర్గాల సమాచారం ప్రకారం, అలీ తల్లిదండ్రులు ఫఖుర్ దిన్, ఫాతిమా బీ 1965 యుద్ధ సమయంలో పీవోకేకు వెళ్లి, అక్కడి ట్రాల్‌ఖల్ శరణార్థి శిబిరంలో కొన్నేళ్లు గడిపి, 1983లో తమ పిల్లలతో సహా తిరిగి సల్వా గ్రామానికి వచ్చారు. 1997-2000 మధ్యకాలంలో జమ్మూకశ్మీర్ ప్రభుత్వం వారిని శాశ్వత నివాసితులుగా గుర్తించింది. అయితే, వారి పౌరసత్వ దరఖాస్తు మాత్రం కేంద్ర ప్రభుత్వం వద్ద ఇంకా పెండింగ్‌లో ఉంది."మా తల్లిదండ్రులు, పూర్వీకులంతా ఈ గ్రామంలోనే ఖననం చేయబడ్డారు. మా కుటుంబానికి ఇక్కడ శతాబ్దాల చరిత్ర ఉంది. మా కుటుంబంలో సైన్యంలో పనిచేస్తున్న వారితో సహా 200 మందికి పైగా సభ్యులున్నారు. ఇలాంటి సమయంలో ఈ నోటీసు రావడం మాకు దిగ్భ్రాంతి కలిగించింది" అని అలీ తెలిపారు. ప్రస్తుతం ఆయన మాతా వైష్ణో దేవి పుణ్యక్షేత్రానికి బేస్ క్యాంప్ అయిన కత్రాలో విధులు నిర్వహిస్తున్నారు. ఆయనకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు."నేను ఈ దేశానికి చెందిన వాడిని కాదని చెప్పడం జీవితంలో అత్యంత బాధాకరమైన క్షణం. నేను పాకిస్థాన్‌కు చెందినవాడిని కాదు, అక్కడ నాకెవరూ లేరు. నేను భారతీయుడిని, ఇదే నా దేశం. పోలీసు శాఖను నా ప్రాణం కంటే ఎక్కువగా ప్రేమిస్తున్నాను. దేశం కోసం ప్రాణత్యాగం చేయడానికైనా సిద్ధం" అని అలీ ఉద్వేగంగా అన్నారు.పీవోకేకు చెందిన వాళ్లమనే కారణంగా తనను శత్రు దేశానికి అప్పగించరని భావిస్తున్నామని, ప్రధాని నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా నాయకత్వంపై తనకు పూర్తి విశ్వాసం ఉందని ఆయన అన్నారు. క్లిష్ట సమయంలో తమకు అండగా నిలిచిన న్యాయవాదుల బృందానికి, సామాజిక కార్యకర్త సఫీర్ చౌదరికి అలీ కృతజ్ఞతలు తెలిపారు.







# ముగ్గురు పిల్లలతో కలిసి తల్లి ఆత్మహత్య.. పోలీసులకు దొరికిన లేఖ..




విజయభారతి తెలుగు దినపత్రిక .03-05-2025 లోపల భార్యతో పాటు ముగ్గురు పిల్లలు ఉరి తాడుకు వేలాడుతూ కనిపించారు. అతడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు.థానే : మహారాష్ట్రలోని థానేలో దారుణం చోటుచేసుకుంది. ఒకే ఇంటికి చెందిన నలుగురు ఆత్మహత్య చేసుకున్నారు. భర్త ఇంటికి తిరిగి వచ్చే సరికి భార్యతో పాటు ముగ్గురు పిల్లలు ఉరి తాడుకు వేలాడుతూ కనిపించారు. ఈ సంఘటన శనివారం ఉదయం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మహారాష్ట్రలోని థానే.. భివాండికి చెందిన ఓ వ్యక్తి తన భార్య, ముగ్గురు పిల్లలతో అక్కడి ఓ ఇంట్లో నివాసం ఉంటున్నాడు. ఆ భర్త నైట్ షిఫ్ట్ చేస్తూ ఉన్నాడు. రోజూ లాగే శుక్రవారం రాత్రి కూడా నైట్ షిఫ్ట్‌కు వెళ్లాడు. శనివారం ఉదయం ఇంటికి తిరిగి వచ్చాడు. తలుపు లోపలినుంచి లాక్ చేసి ఉండటంతో.. భార్యను పిలిచాడు. స్పందన రాలేదు. తలుపు దగ్గర చప్పుడు చేశాడు. అయినా స్పందన రాలేదు. కిటికీ దగ్గరకు వెళ్లి లోపలికి చూశాడు. అక్కడి దృశ్యం చూసి షాక్ అయ్యాడు. అతడి గుండె పగిలినంత పనైంది. లోపల భార్యతో పాటు ముగ్గురు పిల్లలు ఉరి తాడుకు వేలాడుతూ కనిపించారు. అతడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు.తలుపు బద్దలు కొట్టి లోపలికి వెళ్లారు. శవాలను కిందకు దించి పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులకు సంఘటనా స్థలంలో ఓ సూసైడ్ నోట్ దొరికింది. దాన్ని స్వాధీనం చేసుకున్నారు. అయితే, వారు ఎందుకు ఆత్మహత్య చేసుకున్నారనే దానిపై స్పష్టత రాలేదు. ఇక, ఈ సంఘటనపై సీనియర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ కృష్ణారావు ఖరాడే స్పందిస్తూ.. ' ఓ తల్లి ఆమె ముగ్గురు పిల్లలు ఇంట్లో ఉరి తాడుకు వేలాడుతూ కనిపించారు. అక్కడ ఓ సూసైడ్ నోట్ దొరికింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నాము' అని అన్నారు.

# ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు.. కర్రీ, సాంబార్ సరిగా చేయలేదని..




విజయభారతి తెలుగు దినపత్రిక .03-05-2025 శక్తిత మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం తరలించారు. మర్డర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నిందితుడ్ని అదుపులోకి తీసుకున్నారు. అతడ్ని విచారిస్తున్నారు. అయితే, కర్రీ, సాంబార్ కోసం ఈ హత్య జరగలేదని పోలీసులు భావిస్తున్నారు తినే తిండికోసం ఓ వ్యక్తి ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యను చంపేశాడు. అది కూడా కర్రీ, సాంబార్ సరిగా లేదని ఆమెను పొట్టన పెట్టుకున్నాడు. ఈ సంఘటన కర్ణాటకలోని బాగల్కోట్ జిల్లాలో ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసులు తెలిసిన వివరాల మేరకు.. కర్ణాటక, బాగల్కోట్ జిల్లా, ముగలఖోడకు చెందిన బీరప్ప పూజారీ కొన్నేళ్ళ క్రితం బెల్గాం జిల్లా, వాడగోల గ్రామంలోని బంధువుల ఇంట్లో ఉండి చదువుకుంటూ ఉండేవాడు. అక్కడ అతడికి శక్తిత అనే యువతితో పరిచయం అయింది. ఆ పరిచయం కాస్తా ప్రేమగా మారింది.

వీరి ప్రేమ సంగతి ఇంట్లో వాళ్లకు తెలిసింది. ఒకే కులానికి చెందిన వారు కావటంతో వీరి పెళ్లికి ఇరు కుటుంబాల వారు ఒప్పుకున్నారు. గత సంవత్సరం వీరి పెళ్లి ఘనంగా జరిగింది. అప్పటినుంచి వీరిద్దరూ ముగలఖోదలోనే ఉంటున్నారు. పెళ్లయిన కొన్ని నెలల పాటు ఇద్దరూ ఎంతో అన్యోన్యంగా ఉండేవారు. తర్వాతి నుంచి ఇద్దరి మధ్యా చిన్న చిన్న గొడవలు అవుతూ ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ఏప్రిల్ 29వ తేదీన కర్రీ, సాంబార్ విషయంలో భార్యా భర్తల మధ్య గొడవ మొదలైంది. కర్రీ, సాంబార్ సరిగా లేదని బీరప్ప భార్యను తిట్టాడు. దీంతో గొడవ మొదలైంది. ఆ గొడవ కొద్ది సేపటికే తారాస్థాయికి చేరింది. భార్య మాటకు మాట సమాధానం చెప్పటంతో బీరప్ప తట్టుకోలేకపోయాడు. ఆమెను కిందపడేసి గుండెలపై కూర్చొన్నాడు. తర్వాత గొంతు నులిమి చంపేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. శక్తిత మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం తరలించారు. మర్డర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నిందితుడ్ని అదుపులోకి తీసుకున్నారు. అతడ్ని విచారిస్తున్నారు. అయితే, కర్రీ, సాంబార్ కోసం ఈ హత్య జరగలేదని పోలీసులు భావిస్తున్నారు. బీరప్పకు వేరే మహిళలతో సంబంధం ఉన్నట్లు సమాచారం అందింది. ఈ కారణంతో ఇద్దరికీ గొడవ అయినట్లు తెలుస్తోంది. అన్ని కోణాల్లోంచి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# తెలంగాణలో వర్షాలే వర్షాలు



విజయభారతి తెలుగు దినపత్రిక .03-05-2025
హైదరాబాద్, మే 3: తెలంగాణలో వాతావరణం ఒక్కోసారి ఒక్కోలా మారిపోతుంది. అప్పటి వరకు వేడి గాలులు, ఎండవేడిమితో అల్లాడిపోతున్న ప్రజలకు సాయంత్రం కాగానే చల్లటి వాతావరణం ఉపశమనాన్ని ఇస్తోంది. అంతేకాకుండా ఉన్నట్టుండి వర్షాలు కూడా పడుతున్నాయి. ఉదయం ఎండగా ఉంటూ.. సాయంత్రం వేళల్లో ఆహ్లాదకరమైన వాతావరణంతో ప్రజలకు ఊరట కలిగిస్తోంది. ఇదిలా ఉండగా.. తెలంగాణలో వర్షాలపై వాతావరణ శాఖ కీలక అప్డేట్ ఇచ్చింది. రాష్ట్రాన్ని భారీ వర్షాలు ముంచెత్తనున్నట్లు పేర్కొంది. ఏయే జిల్లాలో వర్షాలు పడనున్నాయో వెల్లడించింది.

రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. రేపటి నుంచి మూడు వర్షాలు పడనున్నాయి. బంగాళాఖాతంలో ఉత్తర, దక్షిణ ద్రోణి ప్రభావంతో ఈ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉదయం పూట ఎండలు దంచికొట్టినప్పటికీ సాయంత్రం వేళల్లో వర్షాలు పడే అవకాశం ఉంది. గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో గాలులు వీస్తాయని.. ఈదురుగాలులతో కూడిన వర్షం పడనున్నట్లు వెదర్ రిపోర్ట్ చెబుతోంది. రాష్ట్రంలో ఏయే జిల్లాలో వర్షాలు పడతాయనే విషయాన్ని కూడా వాతావరణ వాఖ ప్రకటించింది.ముఖ్యంగా ఖమ్మం, మహబూబాబాద్ నల్లగొండ, వరంగల్, జనగాం, సూర్యాపేట, కొత్తగూడెం, ములుగు జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఎక్కువగా ఉంది. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తమంగా ఉండగాలని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు. మరోవైపు అకాల వర్షాలకు రైతులు అల్లాడిపోతున్నారు. ఇటీవల రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షం కురవగా.. పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికి రాకముందే వర్షానికి దెబ్బతినడంతో రైతులు బాధ వర్ణణాతీతమనే చెప్పుకోవాలి. ఈదురుగాలలు, ఉరుములు, మెరుపులతో పాటు వడగళ్ల వర్షంతో పంటలకు అపారనష్టం వాటిల్లింది.

# గొర్రెల స్కామ్ కేసు నిందితుడు మొయినుద్దీన్ ఇంట్లో ఏసీబీ సోదాలు

విజయభారతి తెలుగు దినపత్రిక .03-05-2025
రాష్ట్రంలో సంచలనం సృష్టించిన గొర్రెల కుంభకోణం కేసులో ప్రధాన నిందితుడు మొయినుద్దీన్ ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నగదు బదిలీలకు సంబంధించిన సమాచారాన్ని ఏసీబీ అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది.

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన గొర్రెల కుంభకోణం కేసులో ప్రధాన నిందితుడు మొయినుద్దీన్ ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నగదు బదిలీలకు సంబంధించిన సమాచారాన్ని ఏసీబీ అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది. గొర్రెల కుంభకోణంపై 2023 డిసెంబరులో గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసిన తర్వాత.. కుమారుడు ఇక్రముద్దీన్‌తో కలిసి మొయినుద్దీన్ దుబాయ్ పారిపోయాడు. తొలుత 2.10కోట్ల అక్రమాలు జరిగాయంటూ కేసు నమోదు కాగా.. తదుపరి విచారణలో ఇది రూ.700 కోట్ల కుంభకోణమని అధికారులు తేల్చారు.

అప్పట్లోనే వారిపై లుక్ అవుట్ నోటీసులు జారీ చేయగా.. దుబాయ్ నుంచి మొయినుద్దీన్‌ను రప్పించడానికి ఏసీబీ అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం రాత్రి ఏసీబీ అధికారులు సెర్చ్ వారెంట్‌తో కోకాపేటలో ఉన్న మొయినుద్దీన్ ఇంటికి వెళ్లగా.. ఆయన భార్య అభ్యంతరం వ్యక్తం చేశారు. చివరకు సెర్చ్ వారెంట్ చూపిన తర్వాత ఏసీబీ అధికారులను ఆమె అనుమతించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా మొయినుద్దీన్ భార్యకు సంబంధించిన బ్యాంకు ఖాతాల్లో అనుమానాస్పద లావాదేవీలు గుర్తించినట్లు సమాచారం.




# మళ్లీ సీడబ్ల్యూసీకి ‘పాలమూరు’ డీపీఆర్

విజయభారతి తెలుగు దినపత్రిక .03-05-2025
పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను కేంద్ర జలవనరుల సంఘం(సీడబ్ల్యూసీ)కు మళ్లీ పంపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.అధికారులకు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆదేశం

హైదరాబాద్, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను కేంద్ర జలవనరుల సంఘం(సీడబ్ల్యూసీ)కు మళ్లీ పంపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మైనర్ ఇరిగేషన్‌లో మిగిలిన 45 టీఎంసీలు, బచావత్ ట్రైబ్యునల్ వెసులుబాటులో దక్కిన 45 టీఎంసీలు కలిపి 90 టీఎంసీలతో డీపీఆర్‌ను ఈనెల 6 లేదా 7వ తేదీన దాఖలు చేయాలని భావిస్తోంది. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జలసౌధలో నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో శుక్రవారం వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అనుమతులపై ఆరా తీశారు.ఇందుకు స్పందించిన అధికారులు మైనర్ ఇరిగేషన్‌లో 45 టీఎంసీలు ఏ విధంగా మిగిలాయనే దానిపై లెక్కలు సక్రమంగా లేవని, పోలవరం ప్రాజెక్టు వల్ల దక్కిన 45 టీఎంసీలపై ఉమ్మడి ఏపీకే అధికారాలు ఉన్నాయని, ట్రైబ్యునల్ తేల్చేదాకా ఈ నీటిపై ఏ రాష్ట్రానికి అధికారాలు రావని సీడబ్ల్యూసీ డీపీఆర్‌ను వెనక్కి పంపిందని తెలిపారు. సీడబ్ల్యూసీ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని మైనర్ ఇరిగేషన్‌లో 45 టీఎంసీల నీటిపొదుపుపై శాస్త్రీయంగా లెక్కలు తీశామని చెప్పారు. పోలవరం ప్రాజెక్టును ఏపీ అవసరాల కోసం కడుతున్నందున.. సాగర్ ఎగువన తెలంగాణ మాత్రమే ఉందని, ఈ లెక్కన 45 టీఎంసీలపై పూర్తి అధికారం తెలంగాణకే ఉందని అధికారులు వెల్లడించారు. దాంతో 90 టీఎంసీలతో డీపీఆర్‌ను దాఖలు చేసి, అనుమతులు సాధించాలని మంత్రి ఆదేశించారు.




# 25 ఏళ్ల వరకు నో డ్రైవింగ్ లైసెన్స్.. మైనర్లు దొరికారంటే జరిగేది ఇదే..

విజయభారతి తెలుగు దినపత్రిక .03-05-2025
మైనర్లు డ్రైవింగ్ చేస్తూ చిక్కితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు. డ్రైవింగ్ చేస్తూ దొరికిన మైనర్ల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ తప్పనిసరి అంటున్నారు. అంతేకాకుండా..హైదరాబాద్: భారతదేశంలో 18 ఏళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్న వ్యక్తులు వాహనం నడపడం చట్టవిరుద్ధం. మైనర్లు డ్రైవింగ్ చేస్తూ చిక్కితే కఠిన చర్యలు తప్పవని పోలీసు అధికారులు హెచ్చరిస్తున్నారు. మైనర్లు డ్రైవింగ్ చేస్తే దొరికితే తల్లిదండ్రులు లేదా వాహన యజమానులకు ఏడాది పాటు లైసెన్స్ సీజ్ చేయడంతో పాటు భారీగా జరిమానా, జైలు శిక్ష కూడా ఉంటుందని పోలీసులు పేర్కొన్నారు. అంతేకాకుండా 25 ఏళ్ల వయసు వచ్చే వరకు మైనర్ డ్రైవింగ్ లైసెన్స్ పొందడానికి అవకాశం ఉండదు.1988 మోటారు వాహనాల చట్టం ప్రకారం,18 ఏళ్ల కంటే తక్కువ వయస్సు గలవారు వాహనం నడపడం కరెక్ట్ కాదు. మైనర్ డ్రైవింగ్ చేస్తే వాహనం రిజిస్ట్రేషన్ కూడా రద్దు చేయవచ్చు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి అధికారులు ఈ కఠిన చర్యలు తీసుకుంటున్నారు. కాబట్టి, మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా, మైనర్ల డ్రైవింగ్‌ను ప్రోత్సహించకుండా తల్లిదండ్రులు బాధ్యత వహించాలని పోలీసులు సూచిస్తున్నారు.



# 2024లో సుందర్ పిచాయ్ ప్యాకేజి బాగా తగ్గింది... కారణం ఇదే!

విజయభారతి తెలుగు దినపత్రిక .03-05-2025 ఆల్ఫాబెట్ సీఈఓ సుందర్ పిచాయ్ 2024 వేతనం 10.72 మిలియన్ డాలర్లు
2022 (226 మిలియన్ డాలర్లుతో పోలిస్తే గణనీయమైన తగ్గుదల
మూడేళ్లకోసారి ఇచ్చే స్టాక్ అవార్డు ఈసారి లేకపోవడమే తగ్గుదలకు కారణం
టెక్ దిగ్గజం గూగుల్ మాతృ సంస్థ ఆల్ఫాబెట్, తమ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ) సుందర్ పిచాయ్‌కి 2024 సంవత్సరానికి గాను చెల్లించిన వేతన ప్యాకేజీ వివరాలను తాజాగా వెల్లడించింది. కంపెనీ విడుదల చేసిన 2025 ప్రాక్సీ స్టేట్‌మెంట్ ప్రకారం, పిచాయ్ మొత్తం వార్షిక పారితోషికం 10.72 మిలియన్ డాలర్లుగా (సుమారు రూ. 89 కోట్లు) నమోదైంది. ఇది 2022లో ఆయన అందుకున్న 226 మిలియన్ డాలర్ల భారీ ప్యాకేజీతో పోలిస్తే గణనీయంగా తక్కువ కావడం గమనార్హం.వేతనంలో కోతకు కారణం ఇదేసుందర్ పిచాయ్ వేతన ప్యాకేజీలో ఈసారి ఇంత పెద్ద తగ్గుదల కనిపించడానికి ప్రధాన కారణం ఉందని ఆల్ఫాబెట్ తమ ప్రకటనలో స్పష్టం చేసింది. గతంలో ఆయనకు అందిన భారీ మొత్తంలో ప్రతి మూడేళ్లకోసారి ఇచ్చే స్టాక్ అవార్డు కీలక పాత్ర పోషించింది. అయితే, 2024లో ఆ తరహా పెద్ద స్టాక్ అవార్డు ఏదీ లేకపోవడంతో మొత్తం ప్యాకేజీ విలువ గణనీయంగా తగ్గింది. అయినప్పటికీ, ఆయన మూల వేతనం (బేసిక్ శాలరీ) మాత్రం స్థిరంగా 2 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 16.6 కోట్లు) గానే కొనసాగింది. మిగిలిన మొత్తం సుమారు 8.72 మిలియన్ డాలర్లు స్టాక్ అవార్డులు మరియు ఇతర అలవెన్సుల రూపంలో ఉన్నాయి.భద్రతా వ్యయంలో భారీ పెరుగుదలపిచాయ్ మొత్తం వేతన ప్యాకేజీ తగ్గినా, ఆయన వ్యక్తిగత భద్రత కోసం కంపెనీ చేస్తున్న ఖర్చు మాత్రం భారీగా పెరిగింది. 2024లో సుందర్ పిచాయ్ వ్యక్తిగత భద్రత నిమిత్తం ఆల్ఫాబెట్ ఏకంగా 8.27 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 69 కోట్లు) ఖర్చు చేసినట్లు ప్రాక్సీ స్టేట్‌మెంట్‌లో పేర్కొంది. ఇది 2023లో వెచ్చించిన 6.78 మిలియన్ డాలర్లతో పోలిస్తే దాదాపు 22 శాతం అధికం. పిచాయ్ 2024లో ఎక్కువగా ప్రయాణాలు చేయాల్సి రావడం వల్లే భద్రతా ఏర్పాట్లు, సంబంధిత ఖర్చులు పెరిగినట్లు తెలుస్తోంది.భద్రతా ఖర్చులపై కంపెనీ వివరణఈ భద్రతా ఏర్పాట్లపై కంపెనీ తమ ప్రకటనలో మరింత వివరణ ఇచ్చింది. “2024లో సుందర్ పిచాయ్ భద్రతా ఏర్పాట్లలో నివాస భద్రత, కన్సల్టేషన్ ఫీజులు, సెక్యూరిటీ మానిటరింగ్ సేవలు, కారు మరియు డ్రైవర్ సేవలు, అలాగే అన్ని ప్రయాణాల్లో వ్యక్తిగత భద్రత వంటివి ఉన్నాయి” అని తెలిపింది. ‘ఈ ఏర్పాట్లు, ఖర్చులు సహేతుకమైనవి, అవసరమైనవి మరియు ఆల్ఫాబెట్, దాని వాటాదారుల ప్రయోజనాలకు అనుకూలమైనవని మేము విశ్వసిస్తున్నాము. ఇవి మా వ్యాపారానికి ఎదురయ్యే ప్రమాదాలను తగ్గించడంలో సహాయపడతాయి” అని కంపెనీ పేర్కొంది. అంతేకాకుండా, ఈ అదనపు భద్రతా ఏర్పాట్లను పిచాయ్‌కు వ్యక్తిగత ప్రయోజనంగా పరిగణించడం లేదని, ఎందుకంటే అవి ఆయన ఉద్యోగ బాధ్యతల రీత్యా కల్పించామని కంపెనీ స్పష్టం చేసింది.



# ప్రపంచంలో అత్యంత విలువైన కంపెనీగా మైక్రోసాఫ్ట్

విజయభారతి తెలుగు దినపత్రిక .03-05-2025 ఆపిల్‌ను వెనక్కినెట్టిన మైక్రోసాఫ్ట్.మైక్రోసాఫ్ట్ మార్కెట్ విలువ 3.235 ట్రిలియన్ డాలర్లు
ఆపిల్ విలువ 3.07 ట్రిలియన్ డాలర్లు క్లౌడ్, ఏఐ సేవలకు బలమైన డిమాండ్‌తో మైక్రోసాఫ్ట్ షేర్ల దూకుడుదిగుమతి సుంకాల ప్రభావంతో ఆపిల్ షేర్లు ఈ ఏడాది 18 శాతం పతనం
టెక్నాలజీ ప్రపంచంలో సుదీర్ఘ కాలంగా అగ్రస్థానంలో కొనసాగుతున్న ఆపిల్‌ను వెనక్కి నెట్టి, సాఫ్ట్‌వేర్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ ప్రపంచంలోనే అత్యంత విలువైన కంపెనీగా అవతరించింది. క్లౌడ్ కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగాలలో కనబరుస్తున్న అసాధారణ వృద్ధి మైక్రోసాఫ్ట్‌కు ఈ ఘనతను సాధించిపెట్టింది.
శుక్రవారం నాడు అమెరికా స్టాక్ మార్కెట్లు ముగిసే సమయానికి మైక్రోసాఫ్ట్ మార్కెట్ క్యాపిటలైజేషన్ (మార్కెట్ విలువ) 3.235 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇదే సమయంలో, ఐఫోన్ తయారీదారు ఆపిల్ మార్కెట్ విలువ 3.07 ట్రిలియన్ డాలర్ల వద్ద ముగిసింది. దీంతో టెక్ ప్రపంచంలో మైక్రోసాఫ్ట్ అగ్రపీఠాన్ని కైవసం చేసుకుంది. ఈ జాబితాలో ప్రముఖ చిప్ తయారీ సంస్థ ఎన్విడియా 2.76 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ విలువతో మూడో స్థానంలో నిలిచినట్లు ‘ది ఇన్ఫర్మేషన్’ న్యూస్‌లెటర్ నివేదించింది.గత గురువారం విడుదలైన మార్చి త్రైమాసిక ఆర్థిక ఫలితాలు విశ్లేషకుల అంచనాలను మించిపోవడంతో మైక్రోసాఫ్ట్ షేర్లు భారీగా పెరిగాయి. తమ క్లౌడ్ సేవలు, ఏఐ ఉత్పత్తులకు డిమాండ్ స్థిరంగా కొనసాగుతోందని కంపెనీ సీఈఓ పెట్టుబడిదారుల సమావేశంలో హైలైట్ చేశారు. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ కంప్యూటింగ్‌పై మైక్రోసాఫ్ట్ వ్యూహాత్మకంగా దృష్టి సారించడంపై పెట్టుబడిదారులలో విశ్వాసం పెరుగుతోందని



# నల్గొండ ఆ రెండు రకాల తీవ్రవాదాలకు అడ్డాగా మారింది: రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు

**విజయభారతి తెలుగు దినపత్రిక .03-05-2025** వామపక్ష, ఐఎస్ఐ తీవ్రవాదాలకు నిలయంగా మారిందని ఆరోపణ
మదర్సాలను కూడా పాఠశాలల తరహాలో తనిఖీ చేయాలని డిమాండ్
రాష్ట్రంలో ఆలయాలపై ఘటనల వెనుక కుట్ర ఉందని అనుమానం వ్యక్తం
నల్గొండ జిల్లా రెండు రకాల తీవ్రవాదాలకు అడ్డాగా మారిందని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు సంచలన ఆరోపణలు చేశారు. నల్గొండలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నల్గొండ అత్యంత సున్నితమైన జిల్లా అని, ఇక్కడ వామపక్ష తీవ్రవాదంతో పాటు ఐఎస్ఐ సంబంధిత కార్యకలాపాలు కూడా కొనసాగుతున్నాయని ఆయన అన్నారు.ఈ రెండు రకాల తీవ్రవాద శక్తులు బీజేపీ ఎదుగుదలను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయని, అయినప్పటికీ తమ పార్టీ కార్యకర్తలు ప్రాణాలకు తెగించి పార్టీ కోసం పనిచేస్తున్నారని అన్నారు. ఇటీవల పహల్గామ్‌లో మతం పేరుతో హిందువులపై జరిగిన దాడిని ప్రస్తావిస్తూ, దేశంలో పరిస్థితులు ఎటువైపు వెళుతున్నాయో సమాజం ఆలోచించాలని అన్నారు. వివిధ పేర్లతో జిహాద్ జరుగుతోందని, మదర్సాల ద్వారా కూడా ఇలాంటి కార్యకలాపాలు సాగుతున్నాయని ఆయన ఆరోపించారు.పాఠశాలలు, కళాశాలలను తనిఖీ చేస్తున్నట్లే జిల్లా కలెక్టర్, ఎస్పీలు మదర్సాలను కూడా తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు. మదర్సాలలో ఎవరు నివసిస్తున్నారు, వారికి ఎలాంటి బోధనలు అందుతున్నాయనే విషయాలపై సమగ్ర విచారణ జరపాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. రాష్ట్రంలో కులగణన చేపట్టి ఆదర్శంగా నిలిచామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, మదర్సాల వ్యవహారంపై కూడా దృష్టి సారించాలని సూచించారు.నల్గొండ వంటి ప్రాంతాల్లో ఐఎస్ఐ ఉగ్రవాదులు నేరాలకు పాల్పడుతుంటే, జిల్లా అధికారులు మదర్సాలు, రోహింగ్యాలు, బంగ్లాదేశీయుల లెక్కల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో అధికారం మారినప్పుడల్లా ప్రభుత్వ యంత్రాంగం క్షేత్రస్థాయి వాస్తవాలను విస్మరించి పాలకులకు అనుకూలంగా పనిచేయడంలో విఫలమవుతోందని ఆరోపించారు.
సికింద్రాబాద్ ముత్యాలమ్మ గుడి, సదాశివపేట, కొమురవెల్లిలలో ఇటీవల ఆలయాల్లో జరిగిన ఘటనలను రఘునందన్ రావు ప్రస్తావించారు. కొమురవెల్లి ఘటనలో మానసిక స్థితి సరిగా లేని వ్యక్తి విగ్రహంపై మూత్ర విసర్జన చేశారని, జిన్నారం ఘటనలో కోతులు విగ్రహాన్ని పడేశాయని పోలీసులు చెప్పడాన్ని ఆయన తప్పుబట్టారు. మానసిక స్థితి సరిగా లేని వ్యక్తులు కేవలం ఆలయాలనే ఎందుకు లక్ష్యంగా చేసుకుంటున్నారని, మసీదులు, చర్చిలలో ఇలాంటి సంఘటనలు ఎందుకు జరగడం లేదని ప్రశ్నించారు. కోతులు పడగొట్టేంత తేలికగా విగ్రహాలు ఉంటాయా అని ఆయన సందేహం వ్యక్తం చేశారు.



# పహల్గామ్ ఉగ్రదాడి గురించి అమెరికాకు తెలుసు.. నివేదిక ఉంది: కేఏ పాల్

**విజయభారతి తెలుగు దినపత్రిక .03-05-2025** ఉగ్రదాడి గురించి పూర్తి సమాచారం అమెరికా ఇంటెలిజెన్స్ వద్ద ఉందన్న పాల్
ఎవరు దాడి చేశారు, ఎందుకు చేశారో నివేదికలో ఉందని వ్యాఖ్య
ఈ దాడి ఎవరి కొరకు చేశారో కూడా ఉందన్న పాల్
పహల్గామ్ ఉగ్రదాడి గురించి అమెరికాకు తెలుసని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఉగ్రదాడికి సంబంధించిన పూర్తి సమాచారం అమెరికా ఇంటెలిజెన్స్ వద్ద ఉందని అన్నారు. పహల్గామ్‌లో దాడులు ఎవరు చేశారు, ఎందుకు చేశారు, వారి వెనుక ఎవరున్నారనే విషయాలు అమెరికా నివేదికలో ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఈ దాడి ఎవరు, ఎవరి కోసం చేశారనే వివరాలు కూడా నివేదికలో ఉన్నాయని తెలిపారు.వాషింగ్టన్ పోస్ట్ జర్నలిస్టును టర్కీలోని సౌదీ ఎంబసీలోనే ముక్కలు ముక్కలు చేశారని, అది చేయించింది ఎవరు, చేసింది ఎవరో కూడా అందరికీ తెలుసని అన్నారు. ఈ దుర్ఘటనను ప్రపంచమంతా ఖండించిందని, కానీ ట్రంప్ మాత్రం మిలియన్ల డాలర్లు తీసుకొని సౌదీని కాపాడారని ఆరోపించారు. రాజకీయాల్లో డబ్బుతో ఎవరినైనా కొనేసే కుట్రలు చేస్తున్నారని, ఆ చట్టాన్ని కూడా డబ్బుతో కొనేస్తున్నారని విమర్శించారు.రష్యా-ఉక్రెయిన్ యుద్ధం గురించి మాట్లాడుతూ, రష్యా ఆక్రమించిన 20 శాతం ఉక్రెయిన్ ప్రాంతాన్ని రష్యాకు ఇచ్చేయాలని ట్రంప్ మాట్లాడుతున్నారని, దీనిని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. ట్రంప్ ప్రకారం చైనా ఆక్రమించిన భారత భూభాగాన్ని చైనాకు ఇచ్చేయాలా అని ప్రశ్నించారు. ఆ విషయానికి వస్తే చైనా ఆక్రమించిన హాంకాంగ్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్ ప్రాంతాలను కూడా ఆ దేశానికే ఇచ్చేయాలా అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.





# ఇళ్లు అద్దెకు కావాలంటూ వచ్చి..ఏం చేశారంటే




**విజయభారతి తెలుగు దినపత్రిక .03-05-2025** వారాసిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పార్సిగుట్టలో పి. పారిజాత అనే మహిళ ఒంటరిగా జీవిస్తోంది. తాను ఉంటున్న ఇంట్లో మరో పోర్షన్ అద్దెకు ఇవ్వాలని భావించిన మహిళ టూలెట్ బోర్డు పెట్టింది.
హైదరాబాద్, మే 3: నగరంలో దొంగలు రెచ్చిపోతున్నారు. ఎప్పుడూ ఒకేలా కాకుండా దొంగతనం చేయడంలో కూడా రూటు మారుస్తున్నారు దుండగులు. సాధారణంగా ఇంట్లో ఎవరూ లేనిది చూసుకుని, రాత్రి సమయాల్లో దొంగలు దొంగతనానికి పాల్పడుతుంటారు. బ్యాంకుల్లో, ఏటీఎంలలో, ఒంటరిగా ఉన్న వ్యక్తుల ఇళ్లలో దొంగతనం చేస్తుంటారు. ఎప్పుడూ ఒకే ఫార్మాట్‌లో కాకుండా వెరైటీగా దొంగతనం చేయాలని భావించారు సదరు దుండగులు. ఇందు కోసం పక్కా ప్రణాళికను సిద్ధం చేసుకున్నారు. అనుకున్నదే తడువుగా తమ ప్లాన్‌ను అమలు చేశారు కూడా. ఇంతకీ దొంగలు ఏ రకంగా దొంగతనానికి పాల్పడ్డారో ఇప్పుడు చూద్దాం.సికింద్రాబాద్‌లో ఒంటరిగా ఉన్న మహిళ నుంచి భారీగా బంగారాన్ని అపహరించారు దుండగులు. ఇక్కడ అసలు ట్విస్ట్ ఏంటంటే దొంగలు దర్జాగా వచ్చి మరీ దొంగతనం చేశారు. వారాసిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పార్సిగుట్టలో పి.పారిజాత అనే మహిళ ఒంటరిగా జీవిస్తోంది. తాను ఉంటున్న ఇంట్లో మరో పోర్షన్ అద్దెకు ఇవ్వాలని భావించిన మహిళ టూలెట్ బోర్డు పెట్టింది. ఇదే ఆమె పాలిట శాపంగా మారినట్టైంది. ఇంట్లో ఉన్న మహిళ దగ్గరకు ఇద్దరు యువకులు బైక్‌పై వచ్చారు. మహిళ ముందు అమాయకంగా నటించిన ఇద్దరు యువకులు తమకు ఇళ్లు అద్దెకు కావాలని అడిగారు. అలాగే ఇళ్లు చూస్తామంటూ ఆమెను నమ్మించి లోపలకు వచ్చారు. అప్పుడే వాళ్ల అసలు రూపాన్ని మహిళకు చూపించారు.
మహిళతో లోపలికి వచ్చిన దుండగులు ఒక్కసారిగా ఆమెపై దాడి చేశారు. మహిళను బెదిరించి మరీ భారీగా బంగారు నగలను దోచుకున్నారు. ముందుగా మహిళను బెడ్ రూంలో కుర్చీకి తాళ్లతో కట్టేసి.. అరవకుండా మూతికి ప్లాస్టర్ వేసి ఆపై కత్తితో బెదిరించారు. యువకుల బెదిరింపులతో తీవ్ర భయాందోళనకు గురైంది మహిళ. ఏం జరుగుతుందో తెలుసుకునే లోపే సదరు దుండగులు ఇంట్లో ఉన్న మూడు తులాల బంగారాంతో పాటు రూ.6 వేల నగదును ఎత్తుకెళ్లారు. ఆ తరువాత అక్కడి నుంచి పరారయ్యారు. ఈ ఘటనపై బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. ఇద్దరు యువకులు వచ్చి దొంగతనానికి పాల్పడినట్లు బాధితురాలు పోలీసులకు తెలిపింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. చుట్టుపక్కల సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. ఇద్దరు దుండగుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

# ఏటీఎంలలో డబ్బులు డ్రా చేసేప్పుడు జాగ్రత్త.. లేకపోతే మీ డబ్బులు మటాష్

**విజయభారతి తెలుగు దినపత్రిక .03-05-2025**
వినియోగదారులు ఏటీఎంల వద్దకు వెళ్లి డబ్బులు డ్రా చేసేందుకు ప్రయత్నించారు. కానీ డబ్బుల రాకపోవడంతో వెనుదిరిగారు. కొద్దిసేపటికే తమ ఖాతాల నుంచి డబ్బులు విత్ డ్రా అయినట్లు వచ్చిన సందేశం చూసి షాక్ అయ్యారు. ఏం జరిగిందో తెలుసుకుందాం.హైదరాబాద్, మే 3: ఏటీఎంలలో) డబ్బులు డ్రా చేసే వారినే లక్ష్యంగా చేసుకుని కొత్త రకం మోసానికి తెరలేపారు కొందరు దుండగులు. డబ్బు డ్రా చేసేందుకు వచ్చిన వ్యక్తులకు మాయ మాటలు చెప్పి డబ్బులు రాకుండా చేయడం.. ఆపై వారు వెళ్లిపోగానే ఆ డబ్బును ఈ కేటుగాళ్లు తీసేసుకోవడం చకచకగా జరిగిపోయేవి. ఇలా ఒకటి కాదు రెండు దాదాపు 12 సార్లు ఇదే విధంగా వినియోగదారులను మోసం చేసి డబ్బును కాజేశారు. అయితే తాము డబ్బును విత్ డ్రా చేయన్నప్పటికీ తమ అకౌంట్‌లో నుంచి డబ్బులు కట్ అయినట్లు మెసేజ్‌లు రావడంతో వినియోగదారులు అవాక్కయ్యారు. ఈ విషయాన్ని పోలీసులకు తెలపడంతో ఆ దుండగుల భరతం పట్టారు పోలీసులు. ఇంతకు ఏం జరిగిందో ఈ స్టోరీలో చదవండి.
%బ్యాంకు సెలవు రోజును ఎంచుకుని భద్రతా సిబ్బంది లేని ఏటీఎంలను లక్ష్యంగా చేసుకుని కొత్త తరహా దొంగతనాలకు తెరలేపిన అంతర్రాష్ట్ర దొంగలను తిరుమలగిరి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఏటీఎంల వద్ద వీరు ఏ విధంగా దొంగతనం చేశారనే వివరాలను తిరుమలగిరి ఏసీపీ రమేష్ ఏబీఎన్-ఆంధ్రజ్యోతికి తెలియజేశారు. ఏటీఎంల వద్ద వినియోగదారులను మోసం చేసి డబ్బులు కాజేసిన నిందితులు ఉత్తరప్రదేశ్‌కు చెందిన అతిక్ అహ్మద్, మహమ్మద్ డానిష్‌గా గుర్తించారు. వీరు వృత్తిరీత్యా డ్రైవర్లుగా పనిచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. యూపీకి చెందిన ఈ ఇద్దరు దుండుగులు ముంబైలో నివాసం ఉంటున్నారని, ముంబైలోనే ఈ తరహా దొంగతనానికి ప్రణాళిక రచించినట్లు ఏసీపీ తెలిపారు.




# 5 నుంచి మోడల్ స్కూళ్లలో ఇంటర్ అడ్మిషన్లకు దరఖాస్తుల స్వీకరణ

**విజయభారతి తెలుగు దినపత్రిక .03-05-2025** దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల మెరిట్ కం రిజర్వేషన్ ఆధారిత ఎంపికైన విద్యార్థుల జాబితాను 26వ తేదీన ప్రదర్శిస్తారు.హైదరాబాద్, రాష్ట్రంలోని మోడల్ స్కూళ్లలో ఆంగ్ల మాధ్యమం ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ కోర్సుల్లో చేరడానికి ఐదో తేదీ నుంచి 20వ తేదీ వరకూ దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు మోడల్ స్కూళ్ల అదనపు డైరెక్టర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల మెరిట్ కం రిజర్వేషన్ ఆధారిత ఎంపికైన విద్యార్థుల జాబితాను 26వ తేదీన ప్రదర్శిస్తారు. 27 -31 తేదీల మధ్య అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన జరుగుతుంది. జూన్ రెండో తేదీ నుంచి తరగతులు ప్రారంభమవుతాయి.



# స్కాములు చేసిన వారిని వదలం.. మంత్రి సీతక్క మాస్ వార్నింగ్

**విజయభారతి తెలుగు దినపత్రిక .03-05-2025**
బీఆర్ఎస్ నేతలకు మంత్రి సీతక్క స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. కేసీఆర్ ప్రభుత్వంలో గొర్రెల పంపిణీ స్కీములో అవినీతి జరిగిందని ఆరోపించారు. ఈ పథకంలో అవినీతి చేసిన వారిని వదలమని మంత్రి సీతక్క హెచ్చరించారు.మహబూబాబాద్: గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో స్కీముల పేరుతో స్కాములు చేసిన వారిని వదలమని మంత్రి సీతక్క హెచ్చరించారు. ఇవాళ(శనివారం) కొత్తగూడ మండలం బత్తులపల్లిలో మంత్రి సీతక్క పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. గొర్రెల పంపిణీ స్కీములో డబ్బులు తీసుకున్న వారిని ముక్కుపిండి వసూల్ చేస్తామని అన్నారు. తమ ప్రభుత్వంలో ఈ గొర్రెల పథకాన్ని వినుత్న%శీ%గా అమలు చేస్తామని ప్రకటించారు. రామప్ప వరల్డ్ హెరిటేజ్ కాబట్టి ప్రపంచ దేశాల సుందరీమణులను ఆహ్వానిస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.బడుగు బలహీనవర్గాలకు చెందిన నేత దామోదర సంజీవయ్య అని టీపీసీసీ



మాజీ చీఫ్ వీ. హనుమంతురావు కొనియాడారు. శనివారం నాడు హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో



వీహెచ్ మీడియాతో మాట్లాడారు. మే 7వ తేదీన దామోదర సంజీవయ్య వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించడానికి పార్టీ ముఖ్య నేతలు అంతా హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. దామోదర సంజీవయ్య వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహ ఆవిష్కరణ కోసం అదే రోజు వారి గ్రామానికి వెళ్తున్నానని తెలిపారు. సొంత ఇల్లు లేని ఏకైక ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య అని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా దామోదర సంజీవయ్య అందించిన సేవలు వెలకట్టలేనివని అన్నారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ హయాంలో బలహీన వర్గాల కోసం దామోదర సంజీవయ్య ఎనలేని కృషి చేశారని ఉద్ఘాటించారు. నెక్లెస్ రోడ్డులో ఉన్న సంజీవయ్య విగ్రహానికి నివాళులు అర్పించడానికి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, శ్రేణులు భారీగా హాజరుకావాలని హనుమంతురావు కోరారు.

# సీఎం రేవంత్ రెడ్డి స్వగ్రామంలో 'శంకరనేత్రాలయ' కంటి వైద్య శిబిరం

**విజయభారతి తెలుగు దినపత్రిక .03-05-2025**
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో శంకరనేత్రాలయ సంస్థ ఉచిక కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించింది. ఈ శిబిరంలో స్థానికులు అనేక మందికి కంటి చికిత్స చేశారు. శంకర నేత్రాలయ సంస్థ ఇటీవల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామమైన, కొండారెడ్డి పల్లిలో వారి తల్లి తండ్రుల జ్ఞాపకార్థం, ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించింది. ఇది తెలంగాణాలో శంకరనేత్రాలయ సంస్థ నిర్వహించిన 20వ కంటి శిబిరం. శంకరనేత్రాలయ అమెరికా అధ్యక్షులు బాలారెడ్డి ఇందుర్తి పటిష్ట నాయకత్వంలో, సీఎం రేవంత్ రెడ్డి సోదరులు ఎనుముల కృష్ణ రెడ్డి ప్రోత్సాహంతో ఎంతో విజయవంతంగా జరిగిన ఈ కార్యక్రమంలో, తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మేనేజింగ్ డైరెక్టర్ ఇందుర్తి గణపతి రెడ్డి కూడా కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకరనేత్రాలయ సంస్థకు, ఈ కార్యక్రమంలో సహాయం అందించిన ప్రతి ఒక్కరిని అభినందించారు..ఎంతో ప్రతిష్ఠాత్మకంగా జరిగిన ఈ శిబిరంలో 1888 మంది రోగులను పరీక్షించి 184 మందికి కంటి శుక్ల వ్యాధులు నివారణ శస్త్ర చికిత్సాలు అక్కడికక్కడే, శంకరనేత్రాలయ వారి ప్రత్యేకంగా నిర్మించిన, మొబైల్ ఆపరేషన్ బస్సులలో విజయవంతంగా నిర్వహించారు. ఎనుముల రాజశేఖర్ రెడ్డి, ఎనుముల వేమా రెడ్డి ఎంతో సమర్థవంతంగా ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించి, ఉచిత భోజన సదుపాయాన్ని కూడా కల్పించారు.ఎంతో విజయవంతంగా జరిగిన ఈ శిబిరానికి మెడికల్ రీసెర్చ్ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ గిరీష్ రావు, శంకరనేత్రాలయ అమెరికా కార్యనిర్వాహక వర్గ సభ్యులైన శ్యామ్ అప్పాలి, మూర్తి రేకపల్లి, వంశీ ఏరువరం, శంకరనేత్రాలయ హౌస్టన్ ట్రస్టీ నారాయణ రెడ్డి ఇందుర్తి తమ పూర్తి సహాయ సహకారాలను అందించారు. వారికి ఈ సందర్భంగా ప్రత్యేక




ధన్యవాదాలు తెలపారు.అంకితభావంతో పదిరోజుల పాటు జరిగిన ఈ శిబిరాన్ని, పలువురు ప్రముఖులు సందర్శించి, శంకరనేత్రాలయ సిబ్బందిని అభినందించారు.
పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, తెలంగాణా పశు సంవర్ధక శాఖ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ సంఘ అధ్యక్షులు కేవీఎన్ రెడ్డి, తెలంగాణా అకాడమీ అఫ్ స్కిల్ అండ్ నాలెడ్జి (టాస్క్) సీఈఓ రాఘవేందర్ సుంకిరెడ్డి, అనూష ప్రాజెక్ట్స్ మేనేజింగ్ డైరెక్టర్ జలంధర్ రెడ్డి, ఈ శిబిరాన్ని సందర్శించి, శంకరనేత్రాలయ వారు చేస్తున్న సేవలను



కొనియాడారు. కొండారెడ్డి పల్లి, పరిసరప్రాంత గ్రామప్రజలు, శంకరనేత్రాలయ సంస్థ అందించిన సేవలు ఎంతో విలువయినవని, తమ జీవితాలలో సరికొత్త వెలుగు నింపిందంటూ తమ కృతజ్ఞతలు తెలియచేశారు. గతంలో మాచారం, అచంపేట్, డిండిచింతపల్లి, పోల్కంపల్లి, వెల్దండ, ఆమనగల్, నంది వడ్డేమాన్ గ్రామాలలో నిర్వహించిన కాంపుల ద్వారా కూడా ఎంతో మంది లబ్ధి పొందారు. భవిష్యత్తులో మరిన్ని శిబిరాలు ఏర్పాటు చేసి పేదవారిని ఆదుకోవాలని, ప్రభుత్వపరంగా కూడా శంకరనేత్రాలయ సంస్థ చేస్తున్న ఈ ప్రజాహిత కార్యక్రమాలకు పూర్తి సహకారం అందించాలని తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.




# అసలు నిర్మాణమే జరగని అమరావతికి పునర్ నిర్మాణం ఏంటి?: శైలజానాథ్

## కూటమి ప్రభుత్వంపై శైలజానాథ్ ఫైర్
## అప్పులన్నీ తెచ్చి అమరావతికే ఖర్చు చేస్తున్నారని విమర్శలు
## తద్వారా ప్రాంతీయ అసమానతలు పెంచుతున్నారని వ్యాఖ్యలు

**విజయభారతి తెలుగు దినపత్రిక .03-05-2025**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంటే కేవలం అమరావతి మాత్రమే కాదని, తరతరాలుగా వెనుకబాటుకు గురైన రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాల ప్రజల ఆకాంక్షలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని వైసీపీ నేత సాకే శైలజానాథ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అప్పులను కేవలం అమరావతి నిర్మాణానికే ధారపోయడం ద్వారా ప్రాంతీయ అసమానతలను మరింత పెంచుతున్నారని ఆయన మండిపడ్డారు. అసలు నిర్మాణమే జరుపుకోని అమరావతికి పునర్ నిర్మాణం ఏంటని ప్రశ్నించారు.
గతంలో గ్రాఫిక్స్‌తో ఊదరగొట్టిన చంద్రబాబు ప్రభుత్వం, ఐదేళ్లలో తాత్కాలిక భవనాలు తప్ప రాజధానిలో ఒక్క శాశ్వత నిర్మాణం చేపట్టలేదని శైలజానాథ్ ఎద్దేవా చేశారు. రైతుల నుంచి బలవంతంగా లాక్కున్న 34 వేల ఎకరాలను బీడుగా మార్చి, ఇప్పుడు మళ్లీ 44 వేల ఎకరాలు సేకరిస్తామని, రైతులు ఇవ్వకపోతే 'కష్టంగానైనా' తీసుకుంటామని మంత్రి నారాయణ బెదిరించడం దారుణమని అన్నారు. "ఒకపక్క బస్టాండ్ కట్టడానికి డబ్బుల్లేవంటారు.. గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం పక్కనే ఉండగా, మళ్లీ అమరావతిలో ఎయిర్‌పోర్ట్ ఎందుకు?" అని ఆయన ప్రశ్నించారు.'దేశంలో జాతీయ రహదారి కిలోమీటరు నిర్మాణానికి సగటున రూ. 20 కోట్లు ఖర్చవుతుంటే, అమరావతిలో మాత్రం కిలోమీటర్‌కు ఏకంగా రూ. 59 కోట్లు ఎలా ఖర్చవుతుంది? ఈ డబ్బంతా ఎవరి జేబుల్లోకి పోతోంది?" అని శైలజానాథ్ నిలదీశారు. ఈ పనులకు టెండర్లు పిలవకుండా, కావాల్సిన వారికి నామినేషన్ పద్ధతిలో కట్టబెట్టడం వెనుక భారీగా కమీషన్ల బాగోతం నడుస్తోందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. అమరావతి ముంపు ప్రాంతమని, అందుకే రూ. 1100 కోట్లతో వరద నివారణ పనులు చేపట్టకపోతే రుణాలు ఇవ్వమని బ్యాంకులు చెప్పిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అంటే, తెలిసీ ముంపు ప్రాంతంలో రాజధాని కట్టడానికి వేల కోట్లు తగలేస్తున్నారని విమర్శించారు.వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాల అభివృద్ధిని గాలికొదిలేసి, తెచ్చిన అప్పులన్నీ అమరావతికే ఖర్చు చేయడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటో ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని శైలజానాథ్ డిమాండ్ చేశారు. తాము చేసిన ఆరోపణల్లో నిజం లేకపోతే, ప్రభుత్వం ఆధారాలతో సహా బయటపెట్టాలని ఆయన సవాల్ విసిరారు.




# దాదాసాహెబ్ ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్‌లో కుశేందర్ రమేశ్ రెడ్డికి ఉత్తమ సినిమాటోగ్రాఫర్ అవార్డు

**విజయభారతి తెలుగు దినపత్రిక .03-05-2025** 'రజాకార్' చిత్రంలో తన విజువల్స్‌తో అందరినీ మెస్మరైజ్ చేసిన కుశేందర్ రమేశ్ రెడ్డి.కేకే సెంథిల్ కుమార్ దగ్గర పలు చిత్రాలకు చీఫ్ అసోసియేట్‌గా పనిచేసిన కెమెరామెన్
15వ దాదాసాహెబ్ ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఉత్తమ కెమెరామెన్‌గా నిలిచిన వైనం
'రజాకార్' చిత్రంలో తన విజువల్స్‌తో అందరినీ మెస్మరైజ్ చేశాడు సినిమాటోగ్రాఫర్ కుశేందర్ రమేశ్ రెడ్డి. ఈ మూవీలోని విజువల్స్‌కు గుర్తింపు లభించింది. 15వ దాదాసాహెబ్ ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఉత్తమ సినిమాటోగ్రాఫర్‌గా కుశేందర్ రమేశ్ రెడ్డికి పురస్కారం లభించింది. కేకే సెంథిల్ కుమార్ దగ్గర 'ఈగ', 'బాహుబలి 1','బాహుబలి 2' 'ఆర్ఆర్ఆర్' కి చీఫ్ అసోసియేట్‌గా పని చేస్తూ అంచలంచెలుగా ఎదుగుతూ ఈ రోజు ఇలా దాదాసాహెబ్ ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఉత్తమ కెమెరామెన్‌గా నిలిచారాయన. చరిత్రలో దాగి ఉన్న నిజాన్ని, ఎవ్వరికీ తెలియని వీర గాథల్ని యాటా సత్యనారాయణ 'రజాకార్' చిత్రం ద్వారా తెరపైకి తీసుకువచ్చారు. ఇక ఆయన విజన్‌కు కుశేందర్ రమేశ్ రెడ్డి కెమెరా తోడు అయింది. చరిత్రకు సజీవ సాక్ష్యంగా ఈ చిత్రాన్ని మల్చడంలో ఆయన సినిమాటోగ్రఫీ ఎంతగానో ఉపయోగపడింది.కదిలించే విజువల్స్‌తో మెప్పించిన కుశేందర్ రమేశ్ రెడ్డి...
తాజాగా 15వ దాదాసాహెబ్ ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఉత్తమ సినిమాటోగ్రఫర్‌గా అవార్డును అందుకున్నారు. ఇక, ప్రస్తుతం ఆయన వానర సెల్యులాయిడ్, డైరెక్టర్ మారుతి సమర్పణలో మోహన్ శ్రీవత్స దర్శకత్వంలో వస్తున్న 'బార్బరిక్' చిత్రానికి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. అలాగే పొలిమేర దర్శకుడు అనిల్ విశ్వనాథ్ కథ కథనంతో నాని దర్శకత్వంలో అల్లరి నరేశ్, కామాక్షి భాస్కర్ల జంటగా నటిస్తున్న 12%ూ% రైల్వే కాలనీ చిత్రానికి కూడా పనిచేస్తున్నారు. ఈ సినిమాను ఎస్ఎస్ఎస్ ప్రొడక్షన్ హౌస్ బ్యానర్ మీద చిట్టూరి శ్రీనివాస్ నిర్మిస్తున్నారు. ఇలా చిన్న సినిమా పెద్ద సినిమా అనే తారతమ్యం లేకుండా కంటెంట్ ఉన్న కథలను ఎంచుకుని తనదైన ప్రత్యేక శైలితో దర్శకుల ఆలోచనలకి దృశ్యరూపం అందించాలని తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు.

# పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత.. ప్రధాని మోదీతో మొదటిసారి ఒమర్ అబ్దుల్లా భేటీ

**విజయభారతి తెలుగు దినపత్రిక .03-05-2025** ప్రధాని మోదీతో అరగంట పాటు ఒమర్ అబ్దుల్లా భేటీ
శనివారం ఢిల్లీలోని ప్రధాని నివాసంలో సమావేశం
పహల్గామ్ ఉగ్రదాడి సహా పలు అంశాలపై సంప్రదింపులు
జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా దేశ రాజధాని ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ప్రధానమంత్రి అధికారిక నివాసంలో వీరిద్దరి మధ్య భేటీ జరిగిందని అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ సమావేశం సుమారు 30 నిమిషాల పాటు కొనసాగింది.ఇటీవల జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడితో సహా పలు కీలక అంశాలపై ప్రధానమంత్రి మోదీ, ఒమర్ అబ్దుల్లా చర్చించినట్లు అధికారులు తెలిపారు. ముఖ్యంగా పర్యాటకులే లక్ష్యంగా జరిగిన ఈ దాడి ఘటన అనంతరం నెలకొన్న పరిస్థితులు, భద్రతాపరమైన అంశాలు వీరి మధ్య చర్చకు వచ్చినట్లు సమాచారం.గత నెల 22వ తేదీన పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు మరణించిన విషయం తెలిసిందే. ఈ విషాద సంఘటన తర్వాత ప్రధానమంత్రి మోదీ, ఒమర్ అబ్దుల్లా నేరుగా సమావేశం కావడం ఇదే మొదటిసారి.




# పహల్గామ్ దాడి అనుమానితులు ఉండొచ్చని భారత్ హెచ్చరిక.. కొలంబో విమానంలో భారీ సెర్చ్ ఆపరేషన్

**విజయభారతి తెలుగు దినపత్రిక .03-05-2025** పహల్గామ్ ఉగ్రదాడి అనుమానితులపై భారత్ ఇంటెలిజెన్స్ హెచ్చరిక
చెన్నై నుంచి కొలంబో వెళ్లిన విమానంలో ఆరుగురు అనుమానితులున్నారని సమాచారం
కొలంబో బండారునాయకే విమానాశ్రయంలో శ్రీలంక బలగాల విస్తృత సోదాలు
శ్రీలంకన్ ఎయిర్‌లైన్స్ విమానం యూఎల్122లో క్షుణ్ణంగా తనిఖీలు
ఎలాంటి అనుమానితులు లభ్యం కాలేదని, విమానానికి క్లియరెన్స్ ఇచ్చినట్లు వెల్లడి
జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి సంబంధించిన అనుమానితులు శ్రీలంక చేరుకున్నారన్న సమాచారంతో కొలంబో విమానాశ్రయంలో కలకలం రేగింది. భారత నిఘా వర్గాల నుంచి అందిన సమాచారంతో శ్రీలంక భద్రతా అధికారులు వెంటనే అప్రమత్తమై విమానాశ్రయంలో విస్తృత తనిఖీలు చేపట్టారు.చెన్నై నుంచి కొలంబో చేరుకున్న శ్రీలంకన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన యూఎల్122 విమానంలో ఆరుగురు అనుమానిత ఉగ్రవాదులు ప్రయాణిస్తున్నట్లు భారత అధికారులు శ్రీలంకను హెచ్చరించారు. ఆ విమానం స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 11:59 గంటలకు కొలంబోలోని బండారునాయకే అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండ్ అయింది. వెంటనే శ్రీలంక పోలీసులు, శ్రీలంక వైమానిక దళం, విమానాశ్రయ భద్రతా సిబ్బంది సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు. విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు.చెన్నై ఏరియా కంట్రోల్ సెంటర్ నుంచి తమకు హెచ్చరిక అందిందని శ్రీలంకన్ ఎయిర్‌లైన్స్ ప్రతినిధి ఒకరు మీడియాకు తెలిపారు. విమానంలోని ప్రయాణికులు, వారి లగేజీతో పాటు విమానం మొత్తాన్ని క్షుణ్ణంగా పరిశీలించినట్లు ఆయన పేర్కొన్నారు. గంటల తరబడి జరిపిన విస్తృత తనిఖీల్లో ఎటువంటి అనుమానితులు గానీ, అనుమానాస్పద వస్తువులు గానీ లభ్యం కాలేదని స్పష్టం చేశారు. దీంతో విమానానికి తదుపరి కార్యకలాపాలకు అనుమతి ఇచ్చినట్లు వెల్లడించారు.పహల్గామ్ ప్రాంతంలోని బైసరన్ లోయ వద్ద ఏప్రిల్ 22న పర్యాటకులే లక్ష్యంగా ఉగ్రవాదులు దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ దాడిలో 26 మంది పౌరులు మరణించారు. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది. ఉగ్రవాదులకు సహకరించిన కొందరిని భద్రతా బలగాలు అదుపులోకి తీసుకున్నాయి. అనుమానితులు దేశం విడిచి పారిపోయే అవకాశం ఉందన్న సమాచారంతో భారత అధికారులు పొరుగు దేశాలను అప్రమత్తం చేశారు. అందులో భాగంగానే కొలంబో విమానాశ్రయంలో తనిఖీలు జరిగాయి.




# జీజీహెచ్‌లకు సూపరింటెండెంట్లు, మెడికల్ కాలేజీలకు ప్రిన్సిపాల్స్..సర్కార్ ఉత్తర్వులు





**విజయభారతి తెలుగు దినపత్రిక .03-05-2025** అమరావతి, మే 3: రాష్ట్రంలోని పలు జనరల్ ఆస్పత్రులకు సూపరింటెండెంట్‌లు, మెడికల్ కాలేజీలకు ప్రిన్సిపాల్స్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఈరోజు (శనివారం) ఉత్తర్వుల జారీ చేసింది. మొత్తం ఐదు జనరల్ ఆస్పత్రులకు సూపరింటెండెంట్‌లు, ఆరు మెడికల్ కాలేజీలకు ప్రిన్సిపాల్స్ నియమితులయ్యారు. ఒంగోలు జీజీహెచ్, శ్రీకాకుళం జీజీహెచ్, విజయవాడ జీజీహెచ్, తిరుపతి జీజీహెచ్, మచిలీపట్నం జీజీహెచ్‌లకు కొత్తగా సూపరింటెండెంట్‌ల నియామకం జరిగింది. అలాగే విశాఖ ఏఎంసీ, నెల్లూరు ఏసీపీఎస్ఆర్ కాలేజ్, కాకానాడ జీఎంసీ, నంద్యాల జీఎంసీ, కడప గవర్నమెంట్ కాలేజ్, స్విమ్స్ మెడికల్ కాలేజ్‌కు ప్రిపాల్స్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.కొత్త సూపరింటెండెంట్లు వీరే కేవీ సుబ్రమణ్యం – ఒంగోలు జీజీహెచ్ సూపరింటెండెంట్ అమూల్య – శ్రీకాకుళం జీజీహెచ్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర రావు – విజయవాడ జీజీహెచ్ సూపరింటెండెంట్ ఏ.రాధ – తిరుపతి జీజీహెచ్ సూపరింటెండెంట్ వి.మన్మధరావు – మచిలీపట్నం జీజీహెచ్ సూపరింటెండెంట్ కొత్త ప్రిన్సిపాల్స్ వీరే కేవీఎస్ఎం సంధ్య దేవి – విశాఖ ఏఎంసీ ప్రిన్సిపాల్ జీ రాజేశ్వరి – నెల్లూరు ఏసీఎస్ఆర్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఏ విష్ణువర్ధన్ – కాకినాడ జీఎంసీ ప్రిన్సిపాల్ ఏ సురేఖ – నంద్యాల జీఎంసీ ప్రిన్సిపాల్ టి .జమున – కడప గవర్నమెంట్ కళాశాల ప్రిన్సిపాల్ రవి ప్రభు – స్విమ్స్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్

# సీఎంగారూ.. తులం బంగారం ఎక్కడా..



**విజయభారతి తెలుగు దినపత్రిక .03-05-2025**అబద్దపు మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. అన్ని రంగాల్లో విఫలమైందని మాజీమంత్రి పట్లోళ్ల సబితారెడ్డి అన్నారు. అంతేగాక కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలకు తులం బంగారం ఇస్తామని నమ్మబలికి మోసం చేసిందని ఆమె విమర్శించారు.సీఎంగారూ.. తులం బంగారం ఎక్కడా..హైదరాబాద్: పేదింటి ఆడబిడ్డల పెళ్లి తల్లిదండ్రులకు భారం కాకూడదనే ఉద్దేశంలో దేశంలోనే తొలిసారిగా మాజీ సీఎం కేసీఆర్ విప్లవాత్మకంగా కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలకు శ్రీకారం చుట్టారని మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే పట్లోళ్ల సబితారెడ్డిపేర్కొన్నారు. సరూర్‌నగర్, ఆర్కేపురం డివిజన్లకు చెందిన 99 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను సరూర్‌నగర్ తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా సబితారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కేసీఆర్ ఇచ్చే రూ.1,00,116 తో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన గడిచినా నేటికీ అమలు చేయలేదని, రేవంత్‌రెడ్డి తులం బంగారం ఎక్కడా అని ఆమె ప్రశ్నించారు. 420 హామీలకు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ ఏ ఒక్క హామీని సరిగా అమలు చేయలేదని, ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని తాము వదిలిపెట్టకుండా ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు.
కార్యక్రమంలో తహసీల్దార్ వేణుగోపాల్, నాయబ్ తహసీల్దార్ జంగయ్య, సరూర్‌నగర్ సర్కిల్ ఉపకమిషనర్ సుజాత, కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి, బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ, యూత్‌వింగ్ మాజీ అధ్యక్షుడు లోకసాని కొండల్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల విశ్వాసాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కోల్పోయింది



**విజయభారతి తెలుగు దినపత్రిక .03-05-2025** రేవంత్ ప్రభుత్వంపై ఎంపీ డీకే అరుణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల విశ్వాసాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కోల్పోయిందని ఎంపీ డీకే అరుణ విమర్శించారు.మహబూబ్‌నగర్ సిటీ : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ హామీలు కూడా పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ అన్నారు.
ఇవాళ(శనివారం) మహబూబ్‌నగర్ జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో ఎంపీ డీకే అరుణ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మీడియాతో మాట్లాడారు. ప్రజల ఆకాంక్ష మేరకు బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన తప్పుడు కులగణన అని విమర్శించారు. కేవలం ఎన్నికల కోసమే కులగణన అనే మాట మాట్లాడారని చెప్పారు. ప్రజల విశ్వాసాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కోల్పోయిందని ఎంపీ డీకే అరుణ విమర్శించారు.మొట్టమొదటి కులగణన 1931లో జరిగిందని ఎంపీ డీకే అరుణ గుర్తుచేశారు. ముస్లింలని బీసీ జాబితాలో చేర్చడం అంటే నిజమైన బీసీలను మోసం చేయడమేనని అన్నారు. 2026లో డీ లిమిటెషన్‌కి వెళ్తున్నామని అన్నారు. బీసీలు, ఓసీలకు నిజమైన న్యాయం చేసేది కేవలం ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాత్రమేనని చెప్పారు. జనగణనతో పాటు కులగణన చేయడం ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఒక గొప్ప సంకల్పమని అన్నారు. పార్టీలకు సంబంధం లేకుండా ప్రతి ఒక పేద కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యేలతో పాటుగా ఎంపీలకు కూడా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో కోటాను కల్పించాలని.. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాస్తానని ఎంపీ డీకే అరుణ వెల్లడించారు.

# పెంచలకోన లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలి




**విజయభారతి తెలుగు దినపత్రిక .03-05-2025** పెంచలకోన లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి లోటు పాట్లు లేకుండా చర్యలు చేపట్టాలని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశించారు. శనివారం నాడు అధికారులతో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.నెల్లూరు: పెంచలకోన పెనుశిల లక్ష్మీనరసింహస్వామి, ఆదిలక్ష్మి అమ్మవార్లను ఇవాళ(శనివారం) రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ దర్శించుకున్నారు. పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, కురుగొండ్ల రామకృష్ణ పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. పెంచలకొన లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి ఆనం ఆదేశాలు జారీచేశారు.ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున చలువ పందిళ్లు ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచించారు. 12 రోజుల పాటు కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. రెండు నెలల క్రితం పులి సంచరిస్తోందని సోషల్ మీడియాలో వచ్చిన నేపథ్యంలో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆనం ఆదేశించారు. అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆర్ అండ్ బీ రోడ్ల మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఆలయ అర్చకుల సూచనల మేరకు ఆగమ శాస్త్రం ప్రకారం బ్రహోత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడించారు.

# రేషన్‌కార్డుదారులకు నో చింత.. గడువు పెంచిన సర్కార్




**విజయభారతి తెలుగు దినపత్రిక .03-05-2025** ఏపీలో రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది. ఈ కేవైసీ చేసుకునేందుకు గడువును పెంచుతూ నిర్ణయం తీసుకుంది సర్కార్. అమరావతి, మే 5: ఆంధ్రప్రదేశ్‌లో రేషన్‌కార్డు దారులకు ప్రభుత్వం ) గుడ్‌న్యూస్ చెప్పింది. కొత్త రేషన్‌కార్డులను జారీ చేసేందుకు కసరత్తు చేపట్టిన సర్కార్.. కార్డుల జారీకి ముందు రేషన్‌కార్డుకు ఈ కేవైసీ ప్రక్రియను మొదలుపెట్టింది. ఇందుకోసం ఓ గడువును కూడా విధించింది. ఏప్రిల్ 30 వరకు రేషన్ కార్డు ఈ కేవైసీ చేసుకునేందుకు గడువు విధించింది సర్కార్. అయితే ఏప్రిల్ 30 తేదీ దాటినప్పటికీ కొందరు ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయలేదు. పలు కారణాలతో ప్రజలు ఈ కేవైసీని పూర్తి చేయలేకపోయారు. ఈ క్రమంలో ఇలాంటి వారికి కోసం ప్రభుత్వం తీపికబురు చెప్పింది. ఈ కేవైసీనీ చేసుకునేందుకు గడువును పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ గడువును జూన్ 30 వరకు పొడిగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు చేసింది. ఆ గడువు లోపు ఈకేవైసీని పూర్తి చేయాలని స్పష్టం చేసింది.కాగా.. బోగస్ కార్డులను ఏరివేయడంతో పాటు రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ఉండేందుకు ఈ కేవైసీ ప్రక్రియను తీసుకువచ్చింది ప్రభుత్వం. అందులో భాగంగానే జనవరిలోనే ఈకేవైసీపీ ప్రక్రియను ప్రారంభించింది. ఈకేవీసీ పూర్తి చేసుకునేందుకు ఏప్రిల్ 30 వరకు గడువు విధిస్తూ.. ఆలోపు ఈ ప్రక్రియను పూర్తి చేయని పక్షంలో రేషన్ సరుకులు నిలిపివేస్తామని అధికారులు ప్రకటనలు ఇచ్చారు. రేషన్‌కార్డులు ఉన్న వారు రేషన్ డీలర్లు, ఎండీయూ వాహనాల వద్దకు వెళ్లి ఈ కేవైసీ చేసుకునేందుకు అవకాశం కల్పించారు. అలాగే ఆన్‌లైన్‌లో కూడా ఈ కేవైసీని చేసుకునే విధానాన్ని కూడా అమలులోకి తీసుకొచ్చారు. అయితే కొన్ని కారణాల వల్ల చాలా మంది ఈకేవైసీని పూర్తి చేయలేకపోయారు. అలాంటి వారి కోసమే మరో రెండు నెలల పాటు గడువును పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది ఏపీ ప్రభుత్వం.

# భీమవరంలో దారుణం.. నడిరోడ్డుపై కత్తిపట్టుకుని



**విజయభారతి తెలుగు దినపత్రిక .03-05-2025** నడిరోడ్డుపై ఓ మతిస్థిమితం లేని వ్యక్తి హల్‌చల్ చేశాడు. అతడు చేసే పనిని అక్కడి ప్రజలు చూస్తున్నారే తప్ప ఆపే ప్రయత్నం చేయలేదు. చివరకు ఆ వ్యక్తి నడిరోడ్డుపైనే కుప్పకూలిపోయాడు.పశ్చిమగోదావరి, మే 3: మతిస్థిమితం లేని వ్యక్తులు ఎప్పుడు ఎలా ఉంటారో వారికే తెలియదు. వారిని ఎంతకనిపెట్టుకుని ఉన్నప్పటికీ ప్రమాదకర పరిస్థితులను తెచ్చిపెట్టుకుంటారు. తమను తాము హానీ చేసుకోవడమో.. లేక ఇతరులపై దాడి చేయడమో చేస్తుంటారు. ఇలాంటి వాళ్లు రోడ్లపైకి వస్తే జనం పరిస్థితి ఇక అంతే. ఏ క్షణంలో ఏం చేస్తారో తెలియక భయాందోళనకు గురవుతుంటారు. అయితే భీమవరంలో ఓ మతిస్థిమితం లేని వ్యక్తి చేసిన పనితో ప్రజలు వణికిపోయారు. అతడి దగ్గరకు వెళ్లాలంటేనే భయపడిపోయారు. ఇంతకీ అతడు ఏం చేశాడు.. ప్రజల భయాందోళనకు కారణమేంటో ఇప్పుడు తెలుసుకుందాం.జిల్లాలోని భీమవరంలో ఓ మతిస్థిమితం లేని వ్యక్తి రోడ్డుపై హల్‌చల్ చేశాడు. అతడు చేస్తున్న పని చూస్తి అంతా అవాక్కయ్యారు. ఏం జరుగుతుందో తెలిసే లోపే అతడు రక్తపుమడుగులో పడి ఉన్నాడు. అతడి దగ్గరకు వెళ్లడానికి కూడా ఎవరూ సాహసం చేయలేకపోయారు. ఆ వ్యక్తి చేస్తున్న పనిని చూస్తూ కూడా ప్రజలు, స్థానికులు పట్టించుకోలేదు. చివరకు అందరూ చూస్తుండగానే ఆ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు.ఈరోజు (శనివారం) ఉదయం నడిరోడ్డుపై వచ్చిన మత్తిస్థిమితం లేని వ్యక్తి తనతో పాటు కత్తిని తెచ్చుకున్నారు. జనాల మధ్యలో నిలబడి తన పీకను తానే కోసుకునేందుకు ప్రయత్నించాడు. ఇదంతా కూడా అక్కడే ఉన్న జనం చూస్తున్నప్పటికీ కూడా దగ్గరకు వెళ్లలేదు. అతడు చేసే పనిని చూస్తూ నిలబడ్డారే తప్ప ఆపే ప్రయత్నమూ చేయలేదు. దీంతో ఆ మతిస్థిమితం లేని వ్యక్తి నడిరోడ్డుపై పీకకోసేసుకున్నాడు. తీవ్ర రక్తస్రావం అవడంతో అపస్మారకస్థితిలోకి వెళ్లిపోయాడు. పరిస్థితి విషమించడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు ఉండికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. అయితే సదరు వ్యక్తి తొలుత యనమదుర్రు డ్రైన్‌లోకి దూకగా.. అతడిని పోలీసులు రక్షించారు. ఆ తరువాత మల్లిప్లెక్స్ ఎదుట కత్తితో హల్‌చల్ చేశాడు. కాలు దగ్గర కోసుకున్నాడు కూడా. అనంతరం పీకకోసుకోవడంతో ఆ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అతడి వివరాలు సేకరించి మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించనున్నారు పోలీసులు.

# అధికారిపై చేయి చేసుకున్న కార్పొరేటర్... జీహెచ్ఎంసీ కమిషనర్ హెచ్చరిక!

**విజయభారతి తెలుగు దినపత్రిక .03-05-2025** జీహెచ్ఎంసీ అధికారిపై చేయి చేసుకున్నట్లు కార్పొరేటర్ రాకేశ్ జైస్వాల్‌పై ఆరోపణలు
విధులకు ఆటంకం, దాడి అభియోగాలపై అబిడ్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు
బీఎన్ఎస్ యాక్ట్ 132, 352 సెక్షన్ల నమోదు
అధికారులపై దాడులు సహించబోమన్న జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్
ఘటనపై అధికారుల నుంచి వివరాలు సేకరణ
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) అధికారిపై దాడికి పాల్పడ్డారన్న ఆరోపణలపై బీజేపీ కార్పొరేటర్ రాకేశ్ జైస్వాల్‌పై కేసు నమోదైంది. నగరంలోని అబిడ్స్ పోలీస్ స్టేషన్‌లో ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగానికి చెందిన సెక్షన్ అధికారి తన విధి నిర్వహణలో ఉండగా, కార్పొరేటర్ ఆయనపై దాడి చేశారని ఫిర్యాదు అందింది. ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రభుత్వ ఉద్యోగి విధులకు ఆటంకం కలిగించడం (బీఎన్ఎస్ సెక్షన్ 132), దాడికి పాల్పడటం (బీఎన్ఎస్ సెక్షన్ 352) వంటి అభియోగాల కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.
ఈ సంఘటనపై జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ తీవ్రంగా స్పందించారు. విధి నిర్వహణలో ఉన్న అధికారులపై దాడులకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని స్పష్టం చేశారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలను కమిషనర్ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్పొరేటర్‌పై కేసు నమోదు చేసిన విషయాన్ని అబిడ్స్ పోలీసులు జీహెచ్ఎంసీ కమిషనర్‌కు తెలియజేశారు.




# ఒక్కసారిగా మారిన వాతావరణం.. హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో వర్షం

**చర్లపల్లి, ఉప్పల్, కుషాయిగూడ ప్రాంతాల్లో వర్షం**
**ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం**
**తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వర్షం**

**విజయభారతి తెలుగు దినపత్రిక .03-05-2025** హైదరాబాద్ నగరంలో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. మధ్యాహ్నం వరకు ఉండ తీవ్రంగా ఉండగా... సాయంత్రానికి చల్లబడింది. హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. చర్లపల్లి, ఉప్పల్, కుషాయిగూడ, ఎల్బీనగర్ సహా పలు ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిశాయి.ఈరోజు తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఆదిలాబాద్, నిర్మల్, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, రంగారెడ్డి, సిరిసిల్లలో ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. హైదరాబాద్ నగరంలో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నందున నగరవాసులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.





విజయ భారతి
తెలుగు దిన పత్రిక



# స్పోర్ట్స్



## సూర్యవంశీ పక్కదారి పట్టకుండా బీసీసీఐ కాపాడుకోవాలి.. మాజీ టీమిండియా కోచ్ గ్రెగ్ ఛాపెల్ సూచన



ఇంటర్నెట్ డెస్క్: ఒకే ఒక సెంచరీతో యావత్ క్రికెట్ ప్రపంచాన్ని తనవైపు తిప్పుకున్న టీనేజ్ సంచలనం వైభవ్ సూర్యవంశీ. 14 ఏళ్ల చిరు ప్రాయంలో తన సెంచరీతో ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. భవిష్యత్ టీమిండియాకు ముఖచిత్రంగా నిలిచాడు. దీంతో, అతడి భవిష్యత్తుకు ఢోకా ఉండదన్న వ్యాఖ్యలు సర్వత్రా వినిపిస్తున్నాయి. అయితే, భారత క్రికెట్ సంబంధించి ప్రతి తరంలోనూ ఇలాంటి అద్భుత యువ క్రీడాకారులు తెరపైకి వచ్చారు. కొందరు మాత్రమే అంచనాలను అందుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించారు. మరికొందరు క్రికెట్ ప్రపంచంలోని పేరు ప్రఖ్యాతులు, డబ్బు చూసి పక్కదారి పట్టి కెరీర్‌ను నాశనం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ కోచ్ గ్రెగ్ ఛాపెల్ కీలక వ్యాఖ్యలు చేశారు. సూర్యవంశీని కాపాడుకోవాలంటూ బీసీసీకి సూచన చేశారు.తన కాలమ్‌లో గ్రెగ్ ఛాపెల్.. సూర్యవంశీ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. "సచిన్ టెండుల్కర్ విజయానికి అతడి టాలెంట్ మాత్రమే కాదు. అతడి భావోద్వేగ పరిణితి, సచిన్‌కు చక్కటి మార్గనిర్దేశనం చేసిన చిన్ననాటి కోచ్, బాహ్య ప్రపంచపు సర్కస్‌లో పడి దారి తప్పకుండా కాపాడిన కుటుంబం సచిన్ విజయానికి కారణం. వినోద్ కాంబ్లీ సచిన్ అంత ప్రతిభావంతుడే. కానీ చిన్న వయసులో వచ్చిన గుర్తింపును హ్యాండిల్ చేయలేకపోయాడు. క్రమశిక్షణ తప్పాడు. చివరకు ఎంత వేగంగా ఎదిగాడో అంతే వేగంగా పతనమయ్యాడు. ప్రథ్వీ షా కూడా మరో యువ సంచలనం. అయితే, అతడు మళ్లీ శిఖరాగ్రానికి చేరే అవకాశం ఉండి ఉండొచ్చు. కాబట్టి.. యువ క్రీడాకారుల టాలెంట్ సరిగ్గా మలచాల్సిన అవసరం కూడా ఉంది" అని అన్నారు. సూర్యవంశీని కాపాడుకోవాలని బీసీసీఐ, ఐపీఎల్ ఫ్రాంఛైజీలకు సూచించారు. అతడికి మార్కెటింగ్ కోసం అతిగా వాడొద్దని అన్నారు.

## ఈ తప్పులు చేయకుంటే హైదరాబాద్ జట్టు గెలిచేది..కానీ చివరకు

జట్టు నిన్న గుజరాత్ జట్టుతో ఓడినప్పటికీ, వారి ఆటలో సానుకూల అంశాలు కూడా ఉన్నాయి. అభిషేక్ శర్మ 74 పరుగుల ఇన్నింగ్స్ ఆశాజనకంగా ఉంది. కానీ కొన్ని తప్పులు చేయకుండా ఉంటే హైదరాబాద్ జట్టు గెలిచేదని క్రీడా వర్గాలు అంటున్నాయి. ఆ వివరాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.

జట్టు ఐపీఎల్ 2025 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ లతో జరిగిన 51వ మ్యాచ్‌లో 38 పరుగుల తేడాతో ఓడిపోయింది. అయితే అహ్మదాబాద్‌లోని మోదీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో %ూ=ఎ% జట్టు కొన్ని కీలక తప్పిదాలు చేయకుండా ఉంటే, ఈ మ్యాచ్‌ను గెలిచే అవకాశం ఉండేదని క్రీడా విశ్లేషకులు చెబుతున్నారు. 225 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించడంలో %ూ=ఎ% విఫలమైనప్పటికీ, కొన్ని వ్యూహాత్మక మార్పులు, ఆటగాళ్ల నిర్ణయాలు భిన్నంగా ఉంటే ఫలితం వేరే విధంగా ఉండేది.మ్యాచ్ ఆరంభంలోనే %ూ=ఎ% ఫీల్డింగ్‌లో లోపాలు స్పష్టంగా కనిపించాయి. గుజరాత్ బ్యాటింగ్ సమయంలో శుభ్‌మన్ గిల్ (76), జోస్ బట్లర్ (64), సాయి సుదర్శన్ (48)లు అద్భుతంగా ఆడారు. వీరి ఇన్నింగ్స్‌లో కనీసం రెండు సులభమైన క్యాచ్‌లను  ఫీల్డర్లు జారవిడిచారు. గిల్ 38 పరుగుల వద్ద ఉన్నప్పుడు ఒక క్యాచ్ అవకాశాన్ని అభిషేక్ శర్మ వదిలేశాడు. ఈ క్యాచ్‌ను పట్టి ఉంటే, గిల్ ఇన్నింగ్స్ ముగిసేది. అదే విధంగా బట్లర్ కూడా ఒక సులభమైన క్యాచ్ ద్వారా అవుట్ కాకుండా మరింత స్కోరు చేశాడు.ల కెప్టెన్ పాట్ కమిన్స్ స్వయంగా ఈ ఫీల్డింగ్ లోపాలను స్వీకరించాడు. మేము క్యాచ్‌లను వదిలేశామని, నేను కూడా అందులో ఒకడినని మ్యాచ్ తర్వాత అన్నాడు.




## సన్‌రైజర్స్‌తో మ్యాచ్.. చరిత్ర సృష్టించిన జాస్ బట్లర్

నిన్న హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో జీటీ ప్లేయర్ అరుదైన రికార్డు సృష్టించాడు. ఐపీఎల్‌లో అత్యంత వేగంగా 4 వేల పైచిలుకు పరుగులు మైలు రాయిని చేరుకున్న మూడో ఆటగాడిగా నిలిచాడు. తొలి స్థానంలో క్రిస్ గెయిల్, రెండో స్థానంలో ఏబీ డివిలియర్స్ ఉన్నారు.ఇంటర్నెట్ డెస్క్: అహ్మదాబాద్‌లో నిన్న హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో జీటీ బ్యాటర్ జాస్ బట్లర్ అరుదైన రికార్డు సొంతం చేసుకున్నాడు. ఐపీఎల్‌లో అత్యంత వేగంగా 4 వేల పైచిలుకు పరుగులు మైలు రాయిని చేరుకున్న మూడో ఆటగాడిగా నిలిచాడు. తొలి స్థానంలో క్రిస్ గెయిల్, రెండో స్థానంలో ఏబీ డివిలియర్స్ ఉన్నారు. ఈ మైలురాయిని చేరుకున్న తొలి ఇంగ్లిష్ ఆటగాడిగా కూడా గుర్తింపు సొంతం చేసుకున్నాడు. ఇన్నింగ్స్ ప్రకారం చూస్తే నాలుగో స్థానంలో నిలిచాడు. 105 ఐపీఎల్ ఇన్నింగ్స్‌లో 4 వేల పరుగుల మార్కును చేరుకుని కేఎల్ రాహుల్ తొలి స్థానంలో ఉన్నాడు. 112 ఇన్నింగ్స్‌తో క్రిస్ గెయిల్ రెండో స్థానంలో, 114 ఇన్నింగ్స్‌తో డేవిడ్ వార్నర్ మూడో స్థానంలో ఉండగా జాస్ బట్లర్ 116 ఇన్నింగ్స్‌లో 4 వేల పైచిలుకు పరుగులు చేసి నాలుగో స్థానంలో నిలిచాడు. ఈ కేటగిరిలోని టాప్ ఆటగాళ్లల్లో 40.52 యావరేజ్‌తో, 149.74 స్ట్రైక్ రేట్‌తో గొప్ప సగటు కలిగిన మూడో ఆటగాడిగా నిలిచారు.ఇక హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో కీలక ఇన్నింగ్స్ ఆడిన జాస్.. జీటీ విజయంలో కీలక పాత్ర పోషించాడు. 37 బంతుల్లో 64 పరుగులు చేసి అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. గత నాలుగు ఇన్నింగ్స్‌లో జాస్ 40కి పైగా పరుగులు చేశాడు. మూడు అర్ధశతకాలను కూడా సాధించాడు.

ఈ సీజన్‌లో ఆడిన 10 మ్యాచుల్లో ఏకంగా ఏడు ఓటములను మూటగట్టుకున్న హైదరాబాద్ సన్‌రైజర్స్ ప్లేఆఫ్స్ ఆశలు ఇక లేనట్టే. సాంకేతికంగా రేసులో ఉన్నా కూడా.. నాకౌట్‌కు చేరడం ఇక అసాధ్యమే. ప్రస్తుతం ప్లేఆఫ్స్ అవకాశాలు ఎంతో కొంత ఉన్న జట్టుల్లో హైదరాబాద్ అట్టడుగున ఉంది. సగటు రన్ రేట్ మైనస్ 1.192గా ఉంది. ముంబై ఇండియన్స్, బెంగళూరు, పంజాబ్ కింగ్స్, పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటన్స్ అన్నీ లీగ్ దశను కనీసం 13 పాయింట్లతో ముగిస్తాయి.



## రైజర్స్ కథ ముగిసినట్టే




సన్‌రైజర్స్ హైదరాబాద్ 38 పరుగుల తేడాతో గుజరాత్ టైటాన్స్‌కు ఓటమి చెందింది. ప్లేఆఫ్స్ ఆశలు తరుచూ వదులుకున్న సన్‌రైజర్స్ 7 ఓటములతో కఠిన పరిస్థితుల్లో ఉంది.ఐపీఎల్‌లో తక్కువ బంతుల్లోనే (2677) 4 వేల రన్స్ పూర్తి చేసిన మూడో బ్యాటర్‌గా బట్లర్. గేల్ (2653), డివిల్లీర్స్ (2658) ముందున్నారు.అహ్మదాబాద్: ప్లేఆఫ్స్ బెర్త్‌పై ఆశలను పెట్టుకున్న సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు గట్టి ఝలక్ తగిలింది. మిగిలిన ఐదు మ్యాచ్‌లను కచ్చితంగా గెలవాల్సిన వేళ.. శుక్రవారం గుజరాత్ టైటాన్స్ చేతిలో 38 పరుగుల తేడాతో చిత్తయ్యింది. దీంతో ఏడు ఓటుముల కారణంగా ఆరు పాయింట్లతో ఉన్న కమిన్స్ సేన సాంకేతికంగా రేసులో ఉన్నా.. నాకౌట్ చేరడం దాదాపు అసాధ్యమే. అటు సొంతగడ్డపై ఆల్‌రౌండ్‌షో కనబర్చిన గిల్ బృందం 14 పాయింట్లతో రెండో స్థానానికి ఎగబాకింది. శుక్రవారం జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 224 పరుగులు చేసింది. గిల్ (38 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్సర్లతో 76), బట్లర్ (37 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లతో 64), సుదర్శన్ (23 బంతుల్లో 9 ఫోర్లతో 48) రాణించారు. ఉనాద్కట్‌కు మూడు వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో సన్‌రైజర్స్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 186 పరుగులు చేసి ఓడింది. అభిషేక్ (41 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్సర్లతో 74), క్లాసెన్ (23) మాత్రమే ఆకట్టుకున్నారు. ప్రసిద్ధ్, సిరాజ్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా ప్రసిద్ధ్ నిలిచాడు.అభిషేక్ ఒక్కడే..: భారీ ఛేదనలో రైజర్స్ స్థాయికి తగ్గట్టుగా ఆడలేకపోయింది.




## మెగాస్టార్ సరసన నయన్.. అంతా ఓకే అయితే..




మెగాస్టార్ చిరంజీవి హీరోగా కొత్త సినిమా సెట్స్ మీదకెళ్లనుంది. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించనున్న ఈ సినిమాకు సాహు గారపాటి, సుస్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మిస్తున్నారు.మెగాస్టార్ చిరంజీవి హీరోగా కొత్త సినిమా సెట్స్ మీదకెళ్లనుంది. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించనున్న ఈ సినిమాకు సాహు గారపాటి, సుస్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇటీవల ఈ సినిమా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. త్వరలో రెగ్యులర్ షూటింగ్‌కు వెళ్లనుంది. ప్రస్తుతం ఇతర ఆర్టిస్టల సెలెక్షన్‌లో ఉన్నారు టీమ్. ఈ సినిమాలో చిరుకి జోడీగా ఇద్దరు కథానాయికలు కనిపించనున్నట్లు ఇప్పటికే చిత్ర బృందం నుంచి హింట్ అందింది. అందులో ఓ పాత్ర కోసం నయనతారను సెలెక్ట్ చేసే దిశగా అనిల్ రావిపూడి ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ విషయమై నయన్‌తో చర్చలు జరుగుతున్నట్లు తెలిసింది. ప్లాన్ అంతా ఓకే అయితే ఈ సినిమా చిరు – నయనతార కాంబినేషన్‌లో హ్యాట్రిక్ సినిమా అవుతుంది.గతంలో వీరిద్దరూ సైరా నరసింహారెడ్డి, 'గాడ్ ఫాదర్' సినిమాల్లో కనిపించారు. ఇక ఈ చిత్రంలో మరో హీరోయిన్ పాత్రకు యువ కథానాయికను ఖరారు చేయనున్నట్లు సమాచారం. అనిల్ స్టైల్ వినోదం, యాక్షన్, కుటుంబ అంశాలతో అల్లుకున్న కథతో రూపొందనున్న చిత్రమిది. ఇందులో శివ శంకర వరప్రసాద్‌గా తన ఒరిజినల్ పేరుతో ఉన్న పాత్రలో కనిపించనున్నారు చిరంజీవి. హీరో వెంకటేశ్ కూడా ఇందులో అతిథి పాత్రలో కనిపిస్తారని సమాచారం.

## అప్పుడు వద్దని.. ఇప్పుడు ఓకే అందట..

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా తెరకెక్కనున్న చిత్రం 'స్పిరిట్' సందీప్ రెడ్డి వంగా దర్శకుడు. ఈ చిత్రం షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందా అని ప్రేక్షకులు డార్లింగ్ ఫ్యాన్ ఎంతో ఆతురతగా ఎదురుచూస్తున్నారు.పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ (%ూతీఝఎష్టుం%) హీరోగా తెరకెక్కనున్న చిత్రం 'స్పిరిట్' (%ూజూఱతీఱ%) సందీప్ రెడ్డి వంగా (%ఝఅనవవజూ =వఎఎఎ ఝఅస్త్రు%) దర్శకుడు. ఈ చిత్రం షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందా అని ప్రేక్షకులు డార్లింగ్ ఫ్యాన్ ఎంతో ఆతురతగా ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ చిత్రం నుంచి కొత్త అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. బాలీవుడ్ స్టార్ దీపికా పదుకొణె ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటించబోతునట్లు వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. 'కల్కి' చిత్రంలో ప్రభాస్, దీపికా జంటగా నటించారు. ఈ సినిమా కోసం మరోసారి జోడీ కట్టనున్నట్లు అటు బాలీవుడ్‌లోనూ, ఇటు టాలీవుడ్‌లోనూ టాక్ నడుస్తోంది. ఈ చిత్రం గతేడాది చివర్లో షూటింగ్ ప్రారంభం కావాల్సి ఉంది. అయితే ప్రభాస్ ఇతర చిత్రాలతో బిజీగా ఉండటం వల్ల వాయిదా పడింది. తాజా సమాచారం ప్రకారం ఈ ఏడాది అక్టోబర్ నుంచి షూటింగ్ ప్రారంభమయ్యే అవకాశాలున్నాయని తెలిసింది. గత సంవత్సరం సెప్టెంబరు 8న దీపికా పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అదే సమయంలో 'స్పిరిట్' షూటింగ్ ప్రారంభం అవుతుందనుకున్నారు. ఆ సినిమాలో నటించమని దర్శకుడు సందీప్ రెడ్డి వంగ చేసిన ఆఫర్‌ను దీపిక తిరస్కరించారని టాక్ నడిచింది. అయితే షూటింగ్ ఆలస్యం కావడంతో మళ్లీ ఆ సినిమాను చేయాలని ఈ బ్యూటీ నిర్ణయం తీసుకుందని కొత్తగా వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో 'స్పిరిట్'లో నటించడానికి ఆమె ఓకే చెప్పినట్లు ఫిల్మ్‌నగర్. 2027 ఫస్టాఫ్‌లో ఈ సినిమా రిలీజ్ అయ్యే అవకాశాలున్నాయి. ఇదే విషయాన్ని నిర్మాత భూషణ్‌కుమార్ వెల్లడించారు.



## వరుస సినిమాలతో...



ప్రస్తుతం తెలుగులో క్రిష్ దర్శకత్వంలో అనుష్క 'ఘాటీ' సినిమా చేస్తోంది. ఈ సినిమా తర్వాత ఆమె మరో మూడు నాలుగు సినిమాలను లైన్ లో పెట్టిందని తెలుస్తోంది.టాలీవుడ్ లోనే కాదు... దక్షిణాదిలో అనుష్క శెట్టి కి నటిగా మంచి పేరుంది. ఇక 'బాహుబలి' లో నటించిన తర్వాత అనుష్క పేరు ప్రపంచ వ్యాప్తంగా మారు మ్రోగిపోయింది. అయితే... ఆ తర్వాత మాత్రం అనుష్క ప్రేక్షకుల ఆశలకు తగ్గ సినిమాలు చేయలేదు. ఒకానొక సమయంలో ఆమె నటనకు స్వస్తిపలికేస్తుందేమో అని అభిమానులు భయపడ్డారు కూడా. కానీ 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' మూవీ చేసి... అలాంటి పుకార్లకు చెక్ పెట్టింది. సినిమాలు తగ్గించుకోవడానికి ప్రత్యేక కారణం ఇది అని ఆమె ఎప్పుడూ చెప్పలేదు. బట్... ఆ సినిమా తర్వాత క్రిష్ డైరెక్షన్ లో 'ఘాటీ' మూవీలో నటించింది. షూటింగ్ పార్ట్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ ప్రస్తుతం జరుగుతోంది. త్వరలోనే ఇది జనం ముందుకు రానుంది.సినిమా థియేటర్ టిక్కెట్లు ఇదిలా ఉంటే... అనుష్క శెట్టి కాస్తంత వెనకడుగు వేసింది తప్పితే... చిత్రసీమ నుండి దూరంగా వెళ్ళిపోలేదు. ఇదివరకంత వేగంగా సినిమాలు చేయడం లేదు అంతే!

ఆసక్తికరమైన ప్రాజెక్ట్స్ తన దృష్టికి వస్తే భాషతో నిమిత్తం లేకుండా వాటికి పచ్చజెండా ఊపుతోంది. అలా ఆమె ఓ మలయాళ చిత్రంలో నటిస్తోంది. 'కథనార్' అనే ఈ సినిమాలో అనుష్క నటిస్తోంది. 9వ శతాబ్దానికి చెందిన కడమట్టతు అనే క్రైస్తవ పూజారికి సంబంధించిన కథ ఇది. ఇందులో అనుష్క కాలియన్ కట్టు నీల అనే పాత్రను పోషిస్తోంది. దీని తర్వాత యూవీ క్రియేషన్స్ తీయబోతున్న 'భాగమతి –2' లో నటించబోతోంది. ఈ సినిమాకు సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ ప్రస్తుతం జరగుతోందట. అలానే ప్రముఖ కన్నడ నిర్మాణ సంస్థ హొంబలే ఫిలిమ్స్ ప్రభాస్ తో 'సలార్ –2' కాకుండా మరో సినిమా చేయబోతున్నట్టు ప్రకటించింది. అందులో అనుష్క కథానాయికగా చేస్తోందనే వార్త ఫిల్మ్ నగర్ లో చక్కర్లు కొడుతోంది. మొత్తానికి హీరోయిన్ ఓరియెంటెడ్ మూవీ 'ఘాటీ' తర్వాత అనుష్క సినిమాలు వరుసగా రాబోతున్నాయన్నది వాస్తవం.

## రాజకీయాల్లోకి రావాలనే ఆశ లేదు




ప్రజాస్వామ్యంలో ఎవరైనా రాజకీయాల్లోకి రావచ్చని, ఈ విషయంలో నటీనటులకు ఎలాంటి ఆంక్షలు లేవని సినీ నటుడు అజిత్ వ్యాఖ్యానించారు.

ప్రజాస్వామ్యంలో ఎవరైనా రాజకీయాల్లోకి రావచ్చని, ఈ విషయంలో నటీనటులకు ఎలాంటి ఆంక్షలు లేవని సినీ నటుడు అజిత్ వ్యాఖ్యానించారు. రాజకీయాల్లోకి రావాలనే ఆశ తనకు లేదని, అదే సమయంలో తన మిత్రుడు విజయ్ రాజకీయ ప్రవేశం చేయడం అత్యంత సాహసోపేతమైన చర్య ఆయన ప్రశంసించారు. సినీ రంగంలో ప్రవేశించి 33 యేళ్లు పూర్తయిన సందర్భంగా మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడారు. రాజకీయాల్లో ప్రవేశించే సినీ కళాకారులకు తాను శుభాకాంక్షలు చెబుతానని, అంతేకాని తనకు రాజకీయాల్లో రావాలనే ఉద్దేశం మాత్రం లేదని స్పష్టం చేశారు. రాజకీయాల్లో మార్పు తీసుకు రాగలమనే నమ్మకంతో రాజకీయ ప్రవేశం చేసే వారంతా విజయం సాధించాలనే కోరుకుంటానని చెప్పారు.140 కోట్ల జనాభా కలిగిన భారతదేశం విభిన్న మతాలు, విభిన్నజాతులవారు, విభిన్నభాషలకు చెందిన వారంతా సామరస్యంగా జీవిస్తున్నారని, వీరందరినీ ఏకతాటిపై నడిపించడం రాజకీయ నేతలకే సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రపతి భవన్‌లో పాటించాల్సిన నియమాలు, అక్కడి భద్రతా ఏర్పాట్లు చూసి తాను ఆశ్చర్యపోయానని, నాయకులంతా తమ జీవనయానాన్ని ఎలా సాగిస్తున్నారో అప్పుడే తనకు అవగతమైందన్నారు. ఆ నాయకులను చూసి తాను అసూయపడలేదని, ఓ దేశాన్ని, లేదా ఓ రాష్ట్రాన్ని భుజాలపై మోయటం కష్టసాధ్యమని తెలుసుకున్నాననన్నారు. అందుకనే తాను నటుడు విజయ్ రాజకీయ ప్రవేశం చేయడం సాహసోపేతమైన నిర్ణయమని చెబుతున్నానని పేర్కొన్నారు

EDIT0R ; KOLLURU KUMAR KURUMA H NO 1-54/10/1 MADINAGUDA MIYAPUR HYDERABAD PIN CODE 500049 CELL; 9866222088,9966222088
GMAIL; kumaryadav5861@gmail.com.RANGAREDDY DIST ,CONTACT BY SREENIVAS KURUMA CELL; 9666023180 ,8096660656 ,
REGISTRATATION APPLICATION T/TG/2024/1014/7842/1204